
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
5
మంగళవారం 25 నవంబరు 2025

ఒకటిన సీఎం చంద్రబాబు రాక



- ఉంగుటూరు నియోజకవర్గంలో పెన్షన్ల పంపిణీ, రైతన్నా - మీ కోసం
- ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నం

ఏలూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి):ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిసెంబరు 1న జిల్లా పర్యటనకు రానున్నారు. ప్రతీ నెలా పేద, బడుగు వర్గాల పెన్షన్ల పంపిణీలో సీఎం ఏదో ఒక జిల్లాలో పాల్గొంటున్నారు. ఈసారి ఏలూరు జిల్లా రానున్నట్టు సమాచారం. దీంతో ఆయన పర్యటనకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఉంగుటూరు నియోజకవర్గం చేబ్రోలు, నారాయణపురం గ్రామాల్లో ఏదో ఒకచోట ఆయన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రైతన్నా - మీ కోసం కార్యక్రమం ఈ నియోజకవర్గంలోనే నిర్వహించనున్నారు. అదే రోజు పార్టీ పరిస్థితులపై నేతలతో సమావేశం నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు పర్యటనపై ఈనెల 26న ఏలూరులో జరిగే జిల్లా సమీక్ష కమిటీ (డీఆర్సీ) సమావేశంలో చర్చించి, తుది నిర్ణయం తీసుకుంటారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో సీఎం చంద్రబాబు పోలవరంలో రెండుసార్లు పర్యటించారు. అనంతరం ఈ ఏడాదిలో ఫిబ్రవరి 11న పీ-4 కార్యక్రమాన్ని నూజివీడులోని ఆగిరిపల్లిలో ప్రారంభించారు. తాజా పర్యటన నాలుగోది కానుంది.

టెరిటోరియల్ డీఎఫ్‌వోగా సందీప్‌రెడ్డి బాధ్యతలు



ఏలూరు రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): జిల్లా అటవీ శాఖాధికారి (టెరిటోరియల్)గా పోతంశెట్టి వెంకట్ సందీప్‌రెడ్డి జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన 2017 సివిల్ సర్వీస్ సాధించి 2019లో ఐఎఫ్ఎస్‌కు సెలెక్ట్ అయ్యారు. స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా మండపేట దగ్గరలోని పసలపూడి. గతంలో సబ్ డివిజనల్ అటవీశాఖాధికారి, డోర్నాల, ఇన్‌చార్జి డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, ఆత్మకూరు, జిల్లా అటవీశాఖాధికారిగా కడప, పాడేరులలో విధులు నిర్వ హిస్తూ జిల్లాకు బదిలీపై వచ్చారు. జిల్లాలో గ్రీన్ కవర్ పెంపొందించడం, నర్సరీలను అభివృద్ధి చేయడం, ఫారెస్ట్, వన్య ప్రాణులను సంరక్షించడం, అటవీ ఆక్రమణలు అరికట్టడం, నగర వనములు ద్వారా ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

అడుగడుగునా నీరాజనం



అదే రోడ్డులో.. పాదయాత్ర

కొయ్యలగూడెం మండలం రాజవరంలో గత ఏడాది చేసిన విధంగానే మళ్లీ పవన్ కల్యాణ్ పాదయాత్ర చేశారు. ఆ సమయంలో గ్రామానికి చెందిన కోన విజయలక్ష్మి అధ్వానంగా ఉన్న రోడ్డును చూపించి 'రోడ్డు వేయండయ్యా' అని వేడుకుంది. దీనిపై ఆయన అప్పటికప్పుడు రోడ్డు నిర్మాణానికి ఆర్అండ్‌బీ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆ రోడ్డుపైకి పవన్ రాగానే కారు దిగి పాదయాత్ర చేశారు. రోడ్డు అడిగిన విజయలక్ష్మితో బేటీ అవుతారని అధికారులు ఏర్పాట్లు చేశారు. జనసైనికులు ఒక్కసారిగా ఆయన మీదకు రావడంతో పవన్ ఆమెతో మాట్లాడకుండానే ముందుకు వెళ్లిపోయారు. ఒక చిన్నారిని ఎత్తుకుని ముద్దాడారు. కాన్వాయ్‌కు అడ్డుపడి పవన్‌తో పలువురు యువకులు సెల్ఫీలు దిగారు.





రాజవరంలో జనం.. పవన్ అభివాదం

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురం సుందరగిరిపై వున్న లక్ష్మీ నారసింహుని ఆలయాన్ని సందర్శించారు. గంటన్నరసేపు జరిగిన పర్యటనలో ఏలూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

- ఏలూరు జిల్లాలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీనారసింహునికి పూజలు
- రూ.7.20 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆలయ విస్తరణకు 30 ఎకరాల భూపత్రాలు అందజేత
- లక్ష్మీనరసింహస్వామి వైభవం-ఉపాసనా విధానం పుస్తకం ఆవిష్కరణ

ద్వారకాతిరుమల/కొయ్యలగూడెం నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి విచ్చేసిన పవన్ కల్యాణ్‌కు దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, చినవెంకన్న ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు, ఈవో ఎన్వీ సత్యనారాయణ మూర్తి పూర్ణకుంభ ఘనస్వాగతం పలికారు. పట్టువస్త్రాలను పవన్ తన శిరస్సుపై ఉంచుకుని గర్భాలయంలో కొలువుదీరిన నరసన్నకు సమర్పించి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆయనకు, మంత్రి నాదెండ్లకు పండితులు వేదాశీర్వచనం అందజేశారు. స్వామి మూలవిరాట్ చిత్రపటాన్ని, ప్రసాదాలను కమిషర్ రామచంద్రమోహన్, ట్రస్టీ నివృతరావు, ఈవో మూర్తి అందచేశారు. అనంతరం ఆయన యాగశాలను సందర్శించి హోమగుండాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం 'ఐఎస్ జగన్నాథపురంలో కొలువుదీరిన శ్రీలక్ష్మీనరసింహస్వామి వైభవం- ఉపాసనా విధానము' అనే పరిశోధన గ్రంథాన్ని ఆవిష్కరించారు.ఆలయ అభివృద్ధికి కేటాయించిన 30 ఎకరాల భూమి హక్కు పత్రాలను రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో సత్యనారాయణమూర్తిలకు అందజేశారు. సుమారు 11:40 గంటలకు వచ్చిన ఆయన ముందుగా గ్రామంలో దాదాపు 100 మీటర్ల మేర నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం లక్ష్మీనారసింహుని దర్శించుకున్నారు. ఆలయం ముందు భాగంలో దేవదాయశాఖ నిధులు రూ.3.50 కోట్లతో నిర్మించనున్న ప్రదక్షిణ మండపం, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్ ఎసెట్స్ నిధులు రూ.3.70 కోట్లతో పీఆర్ రహదారి నుంచి ఆలయానికి వెళ్లేందుకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలా ఫలకాలను ఆవిష్కరించారు.

వినతుల హోరు

పవన్‌కు పలు సమస్యలపై వినతులు ఇచ్చారు. కొయ్యలగూడేన్ని మునిసిపాలిటీ చేయాలని వినతిపత్రం అందజేశారు.గవరవరం నుంచి తిమ్మన్న కుంట వరకు రహదారి నిర్మించాలని గంగన్నగూడెం గ్రామస్థులు వినతిపత్రం ఇచ్చారు.ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు.

పర్యటన.. గందరగోళం

పవన్‌కల్యాణ్ పర్యటనలో గందరగోళం నెలకొంది. ముందుగా రాజవరానికి హెలికాప్టర్‌లో వచ్చి అక్కడ నుంచి రోడ్డు మార్గంలో ఆలయానికి వెళ్తారని సమాచారం ఇచ్చారు. ఆర్అండ్‌బీ అధికారులు రాజవరంలో హెలీప్యాడ్ సిద్ధం చేశారు. ఆదివారం సాయంత్రానికి మరలా రోడ్డు మార్గాన వస్తున్నారని సమాచారం వచ్చింది. అధికారులు కనకాద్రిపురం నుంచి ఐఎస్.జగన్నాథపురం వరకు రోడ్లకు మరమ్మతులు చేపట్టారు. రాజమండ్రి ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డు మార్గాన రాజవరానికి చేరుకున్నారు. ఆరిపాటి దిబ్బలు, రాజవరం, మంగదేవి పేట, గంగవరం గ్రామాల మీదుగా కాన్వాయ్ సాగింది. అన్ని గ్రామాల వద్ద పవన్ కల్యాణ్ కారు నుంచి బయటకు వచ్చి ప్రజలందరికి కనబడుతూ వారు ఇచ్చిన వినతులు తీసుకున్నారు.

ఘన స్వాగతం

పవన్‌కు అడుగడుగునా ప్రజలు హారతులు పట్టారు. పూలవర్షాన్ని కురిపించారు. జై పవన్‌కల్యాణ్, జై జనసేన అంటూ నినదించారు. ఆలయం వద్ద, రాజవరం వద్ద ఆయనకు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, గోపాలపురం, పోలవరం, ఉంగుటూరు, నరసాపురం, ఏలూరు, భీమవరం ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకట్రాజు, చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు, బొమ్మిడి నారాయణ నాయకర్, బడేటి రాధాకృష్ణ, పులవర్తి రామాంజనేయులు, కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్, జనసేన నాయకులు కరాటం సాయిబాబు, గడ్డమణుగు రవికుమార్ తదితరులు స్వాగతం పలికారు.



జగన్నాథపురం లక్ష్మీనరసింహస్వామి ప్రదక్షిణ మండపానికి శంకుస్థాపన చేసి.. ఆలయంలో స్వామిని దర్శించుకుని తీర్థం స్వీకరిస్తున్న పవన్ కల్యాణ్



రాజవరంలో దివ్యాంగ బాలుడి గోడు వింటున్న పవన్



ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వితో మాటామంతీ..

హెల్ప్‌లెస్ హ్యాండ్స్!

రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని పరిధిలోని ట్రిపుల్ ఐటీలలో విద్యార్థులకు మెరుగైన భోజన సౌకర్యాలు అందించే క్రమంలో నూతన మెస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన అది నూజివీడు ట్రిపుల్ క్యాంపస్‌లో బెడిసి కొడుతోం దని చెప్పవచ్చు. విద్యార్థులు ఆహారం కోసం రోడ్డెకుతున్నారు.

(నూజివీడు టౌన్-ఆంధ్రజ్యోతి)

- విద్యార్థుల సహకారంతో నడుపుతున్న సంస్థకు మాంసాహార వద్దన కాంట్రాక్ట్
- ట్రిపుల్ ఐటీలో విచిత్ర పరిస్థితి.. అర్ధాకలితో విద్యార్థులు.. నిరసన

ట్రిపుల్ ఐటీ క్యాపంస్‌లలో మెస్‌ల నిర్వహణపై వివాదాలు తలెత్తడంతో మెస్ కాంట్రాక్ట్ సమయం ముగిసిన అనంతరం దసరా సెలవులు తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాలుగు ట్రిపుల్ ఐటీల క్యాంపస్‌ల్లో మెస్‌ల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం అక్షయపాత్ర అనుబంధ సంస్థకు అప్పగించింది. అయితే ఆ సంస్థ కేవలం శాఖాహారం మాత్రమే అందిస్తుండడంతో మాంసాహారం అందించే బాధ్యతను మరో సంస్థకు అప్పగించే దిశగా ఆర్జీకేటి యాజమాన్యం చర్యలు చేపట్టింది. మిగిలిన మూడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో మాంసాహారం అందించే బాధ్యతలను ఒక సంస్థ తీసుకోగా నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో మాంసాహారం అందించే బాధ్యతలను విద్యార్థుల సహకారంతో విద్యార్థుల కోసం నడపబడుతున్న సంస్థ అనుభవ రాహిత్యంతో మాంసాహారం అందించడంలో జరుగుతున్న లోపాలతో విద్యార్థులు అర్ధాకలితో ఉంటూ తిరిగి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. తాజాగా ఆదివారం చాలీచాలని ఆహారంతో ఇబ్బంది పడుతున్నామంటూ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు మెస్ వద్ద నిరసనకు దిగడం విశేషం. దీంతో ఉలిక్కిపడ్డ క్యాంపస్ అధికారులు బయట నుంచి మాంసాహారాన్ని హుటాహుటీన తెప్పించి భోజన ఏర్పాట్లను చేసి విద్యార్థులను శాంతింప చేశారు.



ట్రిపుల్ ఐటీ మెస్ వద్ద ఆదివారం ఆందోళన చేస్తున్న విద్యార్థులు

నిబంధనలు తోసిరాజని

ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ విద్యను అభ్యసిస్తున్న 6,400 మంది విద్యార్థులకు అదనంగా మరో రెండు వేల మంది శ్రీకాకుళం, ఒంగోలు క్యాంపస్‌కు చెందిన వారు వసతి సౌకర్యాలను పొందుతున్నారు. వీరికి మాంసాహారం అందించాల్సిన బాధ్యత నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విద్యార్థుల సహకారంతో ఏర్పడిన ఎన్జీవో సంస్థ అయిన హెల్పింగ్ హ్యాండ్స్‌కు ఆర్జీయూకేటీ యాజమాన్యం అప్పగించింది. వాస్తవంగా ఆహార పదార్థాలను - మిగతా 8వ పేజీలో



విద్యార్థులతో చర్చలు!

మాంసాహార విషయంలో ఆందోళనకు దిగుతున్న విద్యార్థులతో నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆర్జీయూకేటీ రిజిస్టర్ ఎస్.అమరేంద్రకుమార్ వ్యక్తిగత పనుల రీత్యా క్యాంపస్‌కు దూరంగా ఉండడంతో తిరిగి వచ్చాక బుధవారం విద్యార్థులతో చర్చించనున్నట్టు తెలుస్తోంది. అయితే ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో మాంసాహారం అందించే బాధ్యత నుంచి హెల్పింగ్ హ్యాండ్స్ ఈ బాధ్యత నిర్వహించలేమని ఆర్జీయూకేటీకి స్పష్టం చేసినట్టు సమాచారం. దీంతో వచ్చే వారం నుంచి మాంసాహారం అందించే బాధ్యత ఎవరికి అప్పగిస్తారనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.



వినతులు స్వీకరిస్తున్న డీఆర్వో విశ్వేశ్వరరావు

నిర్దేశిత గడువులోగా అర్జీల పరిష్కారం

- డీఆర్వో విశ్వేశ్వరరావు.. పీజీఆర్ఎస్‌లో 277 వినతులు

ఏలూరు రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి):పీజీఆర్ఎస్‌లో అందిన అర్జీలను నాణ్యతతో నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని డీఆర్వో విశ్వేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 277 వినతులు స్వీకరించారు. ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు కె.భాస్కర్, దేవకిదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి వినతులు స్వీకరించారు.

ఆరు మండలాలకు టీడీపీ అధ్యక్షుల నియామకం

ఏలూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి):జిల్లాలో ఆరు మండలాలకు టీడీపీ అధ్యక్షులను నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. పోలవరానికి మంగిన వెంకటరమణ, కొయ్యలగూడెంకు పారేపల్లి రామారావు, జీలుగుమిల్లికి నుంకపల్లి సాయి, టి.నరసాపురానికి నాయుడు రామకృష్ణగౌడ్, వేలేరుపాడుకు అమరావరపు అశోక్, కామవరపుకోటకు కిలారు సత్యనారాయణలను నియమించామన్నారు.



రిలే నిరాహార దీక్షలో వివిధ యూనియన్ల నాయకులు

ఆర్టీసీలో అక్రమ సస్పెన్షన్లపై రిలే దీక్షలు

ఏలూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి):ఆర్టీసీ డిపోలో నలుగురు ఉద్యోగుల అక్రమ సస్పెన్లు ఎత్తివేయాలని కోరుతూ ఏలూరు డిపో కార్యాలయం వద్ద వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు సోమవారం ప్రారం భమయ్యాయి. ఈ దీక్షను అమరావతి జేఏసీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కంచర్ల రమేష్ నిరాహార ప్రారంభించి, ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు డిపో గౌరవాధ్యక్షుడు వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులపై యాజమాన్య మొండివైఖరి వీడకపోతే, ఇతర డిపోలకు ఉద్యమాన్ని విస్తరించామని తెలిపారు. సమగ్ర విచారణకు ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షలో యూని యన్ల నాయకులు వి.రామారావు, కేఎస్‌రావు, ఎ.రమేష్, ఎస్‌కే నాగూర్, వి.సర్వేశ్వరరావు, ఎస్‌వీవీఎస్ నారాయణ, జె.భాస్కర్, కేవీవీరావు కూర్చున్నారు.

ఎస్టీయూ జిల్లా నూతన కార్యవర్గం



నారాయణ పవన్‌కుమార్

ఏలూరు అర్బన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏలూరులోని సంఘ కార్యాలయంలో నిర్వహించి జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియను సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయిశ్రీనివాస్, సహ అధ్యక్షుడు కె.రామచంద్రరావు పర్యవేక్షించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా పి.బి.వి.ఎన్.ఎల్.నారాయణ, కె.ఆర్.పవన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్థిక కార్యదర్శిగా జి.రాము ఎన్నిక య్యారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సాయిశ్రీని వాస్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తక్షణమే స్పందించి ఇన్‌సర్వీస్ టీచర్లను టెట్‌నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభు త్వం డీఏ, పీఆర్సీ బకాయిలను చెల్లించి, నూతన పీఆర్సీ అమలును వేగవంతం చేయాలని కోరారు. జిల్లాలో సంఘ బలోపేతానికి నూతన కార్యవర్గం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికైన సంఘ జిల్లా నాయకులతో ప్రమాణస్వీకారం చేయించారు.

రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా

ఏలూరు రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాలు పాల్గొని మోదీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలలో భాగస్వాములు కావాలని ఇఫ్టూ నాయకుడు బద్దా వెంకట్రావు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్వీడి ప్రసాద్, రెడ్డి శ్రీనివాస్ డాంగే పిలుపునిచ్చారు. ధర్నాకు అంగన్‌వాడీ, ఆశవర్కర్స్, మిడ్‌డే మీల్స్, భవన ఇతర నిర్మాణ రంగం కార్మిక వర్గం, ఎలక్ట్రికల్, పెయింటర్స్ వివిధ వృత్తుల కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అభ్యసనా సామర్థ్యాల మెరుగుదలకు.. పాల్ ల్యాబ్‌లు ఉపయుక్తం

- జిల్లాలో నేటి నుంచి 14 పీఎం శ్రీ హైస్కూళ్లలో ప్రారంభం
- ట్యాబ్‌ల నిర్వహణపై హెచ్‌ఎంలు, టీచర్లకు శిక్షణలో రాష్ట్ర పరిశీలకుడు కిశోర్‌బాబు

ఏలూరు అర్బన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : విద్యార్థి అభ్యసనా సామర్థ్యాలను ప్రస్తుతం చదువుతున్న తరగతికి అనుగుణంగా ఉండేలా సాధించడానికి వీలుగా కేంద్రప్రభుత్వ నిధులతో దశలవారీగా ఎంపికచేసిన పీఎం శ్రీ హైస్కూళ్లలో ఏర్పాటు చేస్తున్న పాల్ (పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్) ల్యాబ్‌లు ఉపయోగపడతాయని సమగ్రశిక్ష అభియాన్ రాష్ట్ర పరిశీలకుడు కిశోర్‌బాబు అన్నారు. మూడో విడతగా జిల్లాలో 14 పీఎం శ్రీ ఉన్నతపాఠశాలల్లో ఏర్పాటుచేసిన పాల్ ల్యాబ్‌లకు సంబంధించి ట్యాబ్‌ల నిర్వహణపై హెచ్‌ఎంలు, టీచర్లకు ఒకరోజు శిక్షణ సోమవారం స్థానిక సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూలులో జరిగింది. కిశోర్‌బాబు మాట్లాడుతూ ఒక్కో స్కూలుకు 30చొప్పున ట్యాబ్‌లను ఇప్పటికే పంపిణీ చేశామని, మంగళవారం నుంచే ఈ ట్యాబ్‌లలో పాల్ ల్యాబ్‌లను ప్రారంభించాలని ఆదేశించారు. విద్యార్థి అభ్యసనా సామర్థ్యంపై తొలుత ట్యాబ్‌ద్వారా మదింపు పరీక్ష నిర్వహించి, అందులో వచ్చిన వాస్తవ ఫలితానికను గుణంగా సంబంధిత సబ్జెక్టు పాఠ్యాంశంపై ఫండమెంటల్స్ సాధించేలా చేయడమే పాల్ ల్యాబ్ ముఖ్యోద్దేశ్యమన్నారు. రెగ్యులర్ క్లాసులకు విఘాతం కలుగకుండా వారానికి రెండు పీరియడ్లు గణితం, ఒక్కో పీరియడ్ చొప్పున తెలుగు, ఇంగ్లీషు సబ్జెక్టులను ప్రత్యేకించినట్టు తెలిపారు. సమగ్రశిక్ష జిల్లా ఏపీసీ కె.పంకజ్ కుమార్ మాట్లాడుతూ పాల్ ల్యాబ్‌లవల్ల విద్యార్థి అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడతాయన్నారు. సహాయ గణాంకాధికారి డి.రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం వట్లూరులోని ఏపీఆర్‌డబ్ల్యుఎస్, ముసునూరులోని పీఎం శ్రీ జడ్పీ హైస్కూళ్లలో ఏర్పాటుచేసిన పాల్ ల్యాబ్‌ను కిశోర్‌బాబు పరిశీలించారు.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలి

ఏలూరు రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టబద్ధ రిజర్వేషన్లు, సమగ్ర కులగణన జరిపించాలని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఆర్నేపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. తొలుత కలెక్టరేట్ వద్ద సమగ్ర కులగణన చేపట్టాలంటూ నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం షెడ్యూల్డ్ తొమ్మిదిలో పెట్టించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు త్వరలో ముగుస్తుందని ఆరు నెలలు వ్యవధిలో ఎన్నికలు నిర్వహించుకునే వెసులుబాటు ఉన్నందున, మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి, చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు. బీసీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీ,ఈ లుగా వర్గీకరించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. గౌరవ అధ్యక్షుడు వీరంకి త్రినాథ్, నాయకులు పైడి వెంకట్రావు, మెరుగుమాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

లోపలి పేజీలో..

శివాలయంలో ప్రియాంక మోహన్ పూజలు



తణుకు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తణుకు పాతూరులో సోమవారం కపర్దీశ్వర స్వామిని హీరోయిన్ ప్రియాంక మోహన్ దర్శించుకున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమాలో నటించిన ప్రియాంక మోహన్ తణుకులోని జ్యోతిష్యులు డా.భమిడి అఖిల్, ఘనపాటి శ్రీభమిడి సీతారామ కృష్ణావధానులు నివాసానికి విచ్చేశారు. అనంతరం పాతూరులోని కపర్దీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకు హీరోయిన్ రావడంతో పెద్ద ఎత్తున యువత ఫొటోలు దిగేందుకు ఉత్సాహం చూపారు.

నేత్రపర్వం ధ్వజారోహణం



సుబ్రహ్మణ్య ఆలయంలో ధ్వజారోహణ నిర్వహిస్తున్న అర్చకులు

ద్వారకాతిరుమల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి క్షేత్ర ఉపాలయమైన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. సోమవారం ఉదయం విశేష కార్యక్రమాలు జరిగాయి. ఈ క్రమంలో ఆలయ అర్చకులు పండితులు శాస్త్రోక్తంగా అంకురార్పణను జరిపారు. అనంతరం వేదమంత్రోచ్చరణల నడుమ ధ్వజారోహణను నిర్వహించారు. ఆలయంలో నెమలి ధ్వజపటానికి హారతులిచ్చి పూజలు చేశారు. అనంతరం ఎగురవేసి సర్వాదిదేవతాలను స్వామి కల్యాణాన్ని వీక్షించేందుకు రమ్మని వేదమంత్రాలతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమాలు భక్తజనులకు నేత్రపర్వమయ్యాయి.

కొడుకు గెంటేశాడు....న్యాయం చేయాలి

ఆర్డీవో ఎదుట వృద్ధురాలి ఆవేదన



వృద్ధురాలి వద్దకు వచ్చి వినతి పత్రం స్వీకరిస్తున్న ఆర్డీవో దాసిరాజు

నరసాపురం టౌన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఉన్న ఇల్లు , స్థలం నాపేరునా రాసేయ్....లేకపోతే.... నిన్ను పోషించను... నా దగ్గర ఉండొద్దు.... ఇంటిలోంచి వెళ్లిపో అంటూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిని కొడుకు పెడుతున్న చిత్ర హింస, దీన్ని భరించలేక.. ఆ వృద్ధురాలు సోమవారం కుమార్తెల సహాయంతో సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వచ్చింది. ఆర్డీవో దాసిరాజును కలిసి తన గోడు వెళ్ళగక్కింది. మొగల్తూరుకు చెందిన కొల్లాటి సత్యవతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చి తన కుమారుడి నుంచి రక్షించాలని వేడుకున్నది. నా భర్త మూడేళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు, నాకు పింఛన్ కూడా రావడం లేదు, ఈ వయస్సులో పనికి వెళ్లలేను. పోషించాల్సిన కొడుకు కూడా చూడటం లేదు, ఆస్తి ఇవ్వమని వేధిస్తున్నాడు. నన్ను పోషించే విధంగా చూడాలని కోరుకుంది. లేని పక్షంలో తనకు పింఛన్ అయినా ఇప్పించాలని విన్నవించింది. ఉన్న మూడు సెంట్ల స్థలం ఇల్లు రాస్తే రేపు చూడకుండా బయటకు గెంటేస్తే... నా పరిస్థితి ఏమిటంటూ... కన్నీరు పెట్టుకుంది. దీనికి స్పందించిన ఆర్డీవో దాసిరాజు నీ కుమారుడిని పిలిచి కౌన్సెలింగ్ చేస్తానని హామీ ఇచ్చారు. పింఛన్ కూడా వచ్చేలా చూస్తానని భరోసా ఇచ్చారు.



సైకాలజిస్టుల టీమ్‌తో సమగ్రశిక్ష జిల్లా అధికారులు

విద్యార్థుల మానసిక సమస్యలపై సర్వే

ఏలూరు అర్బన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సమస్యలను పరిష్కరించుకోవడానికి మెళకువలపై ప్రభుత్వం నియమించిన సైకాలజీ కౌన్సెలర్ల టీమ్ సోమవారం స్థానిక సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూలును సందర్శించింది. తరగతులవారీగా బాల బాలికలతో వేర్వేరుగా సమావేశమై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సర్వేద్వారా తెలుసుకున్నారు. బహిర్గతంచేయలేని మానసిక, సాంఘిక సమస్యలను నేరుగా ఉపాధ్యాయులకు తెలియజేయాలని, టీచర్లకంటే గొప్ప కౌన్సెలర్లు ఎవరూ ఉండరని పేర్కొన్నారు. సైకాలజిస్టుల బృంద నాయకుడు డాక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మానసిక ఒత్తిళ్లబారినపడిన విద్యార్థులను గుర్తించి, కౌన్సెలింగ్ ద్వారా వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం ద్వారా ఎటువంటి అవాంఛనీయ పరిస్థితుల నుంచి విముక్తులుగా చేయడానికి నిపుణుల బృందాలను జిల్లాలకు ప్రభుత్వం పంపుతోందన్నారు. సమగ్రశిక్ష జీసీడీవో నవీనకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను కలుసుకునేలా షెడ్యూలును రూపొందించామన్నారు. టీమ్ సభ్యులు డాక్టర్ శివలక్ష్మి, ఎ.గుప్తా, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఛాయేంద్రకుమార్, స్కూలు హెచ్‌ఎం కుటుంబరావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం షద్రక్, టీచర్లు పాల్గొన్నారు.

బీసీల కులగణన చేయాలని వినతి



ఎంపీ పాకా సత్యనారాయణకు వినతి పత్రం అందిస్తున్న బీసీ సంక్షేమ సంఘ నాయకులు

భీమవరం టౌన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): బీసీ కులగణన చేసి స్థానిక ఎన్నికల్లో అమ లు చేయాలని సోమవారంనాడు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి వినతి పత్రం అందించా రు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల గడువు ముగుస్తున్న దృష్ట్యా త్వరలో ఎన్నికలు జరుగనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంకేతాలు వెలువడుతున్నాయి. అయితే బీసీలకు రిజర్వేషన్ల అంశం నిర్ధారణ కాకుండానే ఎన్నికలు నిర్వహి స్తే జనాభాలో 56 శాతంగల బీసీలకు నష్టం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నికలలో చట్టంలో తెలిపిన 34 శాతం కూడా కాకుండా 24 శాతానికి పడిపోయిందన్నారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ, జిల్లా బీజేపీ అధ్యక్షురాలు అయినం పూడి శ్రీదేవికి వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కొడవర్తి శివప్రసాద్, కేశవభట్ల విజయ్, అత్తిలి బాబి, మారిశెట్టి నరసింహ మూర్తి, సందక రమణ, పిన్నింటి రామకృష్ణ, చిక్కాల చందు తదితరులు పాల్గొన్నారు.

పుల్‌టైం వేతనాలు చెల్లించాలి

ఏలూరు రూరల్, నవంబరు 24, (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ స్కూల్ స్వీపర్లకు, స్కూల్ శానిటేషన్ వర్కర్లకు పుల్‌టైం వేతనాలు చెల్లించాలని కోరుతూ డిసెంబరు 1 తేదీ నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టాలని స్కూల్ స్వీపర్లు, శానిటేషన్ వర్కర్లు విస్తృత సమావేశం నిర్ణయించింది. ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఎస్.కృష్ణవేణి, పి దుర్గ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. మున్సిపల్ స్కూల్ స్వీపర్లు, స్కూల్ శానిటేషన్ వర్కర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు రోజుకు 8గంటలకు పైగా పనిచేస్తున్న పార్ట్‌టైం అనే పేరుతో నెలకి రూ.4వేలు, రూ.6వేలు మాత్రమే జీతాలు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవాధ్యక్షులు బి.సోమయ్య, ఎం.చింతాటి లక్ష్మీ, రమాదేవి, ప్రమీల, జగలక్ష్మీ, బాలాజీ, లీలావతి, శ్రీదేవి, పద్మజ పాల్గొన్నారు.

ఆనందం ఆవిరి



- ఒక్కసారిగా పతనమైన కొబ్బరి ధర
- ధర పెరుగుతుందని భారీగా నిల్వలు పెట్టిన వ్యాపారులు
- గతంలో వెయ్యి కాయలు రూ.25 వేలు
- నేడు రూ.10వేలకు పడిపోయిన ధర

ఆచంట, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడూ లేని విధంగా ఈ సారి కొబ్బరి ధర బంగారం రేటు వలే రోజు రోజుకు పెరిగిపోయింది. దీంతో కొబ్బరి రైతులకు కాసుల వర్షం కురిపించింది. ఒక్కసారిగా కొబ్బరికాయ రేటు వెయ్యి కాయలు 25 వేల రూపాయలు పైగానే ధర పలకడంతో అటు రైతులు ఒక్కసారిగా తమ ఆనందం వ్యక్తం చేశారు. ధర పెరగడంతో వ్యాపారుల్లో కూడా తమ వ్యాపా రం బాగా బాగుందని వారు కూడా సంతోషడ్డారు. ఈ ధర సుమారు 4 నెలలు ఉన్నది. అయితే ఇటీవల మరలా ఒకే సారి కొబ్బరి ధ ర దిగి వచ్చింది. ప్రస్తుతం వెయ్యి కాయ ధర పది వేల రూపాయలు మాత్రమే ఉండటంతో రైతుల్లో మరలా అసహనం నెలకొంది. ఇప్పటి వరకు కొబ్బరి ధర పెరగడంతో వ్యాపారులు కూ డా తమకు తగ్గ స్థాయిలో కొబ్బరి కాయలను లక్షల్లో నిల్వ పెట్టారు. అయితే ఒకే సారి ధర పతనం కావడంతో వ్యాపారస్తుల్లో ఆందోళన నెలకొంది. ఒకే సారి కొబ్బరి ధర ఇలా పతనం కావడం ఎపుడూ లేదని కొంత మంది వ్యాపారులు, రైతులు అంటున్నారు. అయితే ప్రస్తుతం ఎటువంటి పండుగలు కూడా లేకపోవడంతో కొబ్బరి ధర పడిపోవడానికి కారణమని, అలాగే కర్ణాటక వంటి రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతి ఎక్కువ ఉన్న కారణంగా ధర పతనమైందని మరికొంత మంది చెబుతున్నారు. ఏదేమైనప్పటికి కొబ్బరి ధర విషయంలో నాలుగు నెలల ఆనందం ఒక్కసారిగా ఆవిరైంది. ధర పెరిగితేనే నష్టాల నుంచి గట్టెక్కుతామని వ్యాపారులు అంటున్నారు. కొబ్బరి ధర మరింత తగ్గుతుందా.. పెరుగుతుందా అన్నది వేచి చూడాల్సిందే.

బాబోయ్..కంపు

చీకటి పడగానే కమ్మేస్తున్న పొగ



గోదావరి ఏటిగట్టుపై చెత్తకు నిప్పు పెట్టిన దృశ్యం

నరసాపురం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): చీకటి పడితే చాలు.. పట్టణాన్ని పొగ కమ్మేస్తోంది. అది కూడా భరించలేని వాసనతో కూడిన పొగ. ఈ పరిస్థితి మార్కెట్‌లోనూ, పాలకొల్లు రోడ్‌లోనూ కనిపిస్తున్నది. మూడు రోజులుగా పట్టణమంతా ఇదే పరిస్థితి నెలకొన్నది. చీకటి పడిన తరువాత ప్రజలు బయటకు రావాలంటే ముక్కుకు గుడ్డ అడ్డంగా పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉన్నది. కొందరు ఈపొగను భరించలేక కంటి దురదలతో బాధపడుతుంటే... మరికొందరు వాంతులకు గురి అవుతున్నారు. ఇంతకి ఇంత పెద్ద మొత్తం పొగ ఎక్కడ నుంచి వస్తుందోని కొందరు స్థానికులు తెలుసుకునే ప్రయత్నం చేశారు. చివరికి పాలకొల్లు రోడ్‌లోని గోదావరి గట్టుకు సమీపంలో ఉన్న మంచినీటి చెరువు వద్ద మండుతున్న కంపోస్టు యార్డు చెత్త పొగ అని తెలుసుకుని షాక్ చెందారు. వీటిని ఉద్దేశపూర్వకంగానే అంటించి ప్రజల్ని అనారోగ్యాలకు గురి చేస్తున్నారంటూ ఫైర్ అవుతున్నారు. కొంత కాలంగా పట్టణంలో చెత్త వేసేందుకు స్థలం లేకుండా పోయింది. ఎక్కడ చెత్త వేసినా... ప్రజలు ఆందోళనకు దిగుతున్నారు. దీంతో పురపాలక సంఘం చేసేది ఏమి లేక పాలకొల్లు రోడ్‌లోని చెరువు వద్ద చెత్తను వేస్తూ వచ్చింది. వీరభవాని ఆలయం నుంచి సుమారు అర కిలోమీటర్ వరకు ఎక్కడ చూసినా.. చెత్త కుప్పలే పేరుకుపోయాయి. దీంతో స్థానికులు ఆందోళనకు దిగారు. చివరికి ఇక్కడ చెత్త వేయడం నిలిపివేశారు. అయితే గట్టుపై ఉన్న చెత్తను తీసి మరో చోట అవకాశం లేకపోవడంతో వాటికి నిప్పులు పెడుతున్నారు. దీంతో ఆ పొగ పట్టణాన్ని కమ్మేస్తూ వస్తుంది. అయితే పురపాలక శానిటరీ సిబ్బంది మాత్రం ఇది తమ పని కాదంటున్నారు. కంపును భరించలేక... స్థానికులెవ్వరైనా వీటిని అంటిస్తున్నారంటూ చెబుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ కమ్మేస్తున్న పొగతో ప్రజలు అనారోగ్యం బారిన పడతామన్న భయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పొగ వాసన భరించలేకపోతున్నాం



మల్లాడి మూర్తి, లాకుపేట

నాలుగు రోజులుగా చీకటి పడితే చాలు పొగ కమ్మేస్తుంది. పొగతో పాటు భరించలేని వాసన. బయకొస్తే కంటి దురదలు, ఆ పొగను పీలిస్తే తుమ్ములు కూడా వచ్చేస్తున్నాయి. ఇబ్బందులు పడుతున్నాం. చీకటి పడగానే కుప్పలకు నిప్పులు పెడుతున్నారు. ఇది ఎవరు చేస్తున్నారో పట్టుకోవాలి. గోదావరి గట్టుపై వేసిన చెత్తను తొలగించాలి.

చెత్త తగలబెడితే కఠిన చర్యలు: కలెక్టర్

భీమవరం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎక్కడైనా బహిరంగంగా చెత్త తగలపెడితే కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో అందరికీ ఇల్లు సర్వే, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన తాగునీరు, తల్లికి వందనం, ఈకేవైసీ అంశాలపై కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. అందరికీ ఇల్లు సర్వేలో ఇప్పటి వరకు 2,206 మంది నమోదు చేసుకున్నారని గతంలో ఇచ్చిన పట్టాలు తాలూకు 24,351 కూడా ఈ సర్వేలో వచ్చేలా చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు అయ్యేలా లబ్ధిదారులను జల్లెడ పట్టాలన్నారు. ముఖ్యంగా శానిటేషన్ వర్కర్ల అందరికీ ఇల్లు మంజూరుకు వారు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో బహిరంగంగా చెత్త తగలబెట్టకూడదన్నారు. చెత్త తెగల పెట్టడం ద్వారా వాతావరణ సమతుల్యం దెబ్బతిని అనేక రోగాలు సంభవిస్తాయన్నారు.

పద్మశాలియ సంఘంలో జంగారెడ్డిగూడేనికి ప్రాధాన్యం



భావనరుషి, ఉమాదేవి, కనకమహాలక్ష్మి

జంగారెడ్డిగూడెం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పద్మశాలియ సంఘం జిల్లా నూతన కార్యవర్గంలో పట్టణానికి చెందిన ముగ్గురికి పదవులు దక్కాయి. ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాడేపల్లి ఉమాదేవి, జిల్లా మహిళా విభాగంలో ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా భావనరుషి, కోసూరి కనకమహాలక్ష్మి నియమితులయ్యారు. వీరికి పద్మశాలీయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వానపల్లి నాగరాజు నియామక పత్రాలు అందజేసినట్లు భావనరుషి తెలిపారు.



రాలీలో పాల్గొన్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

దేశ ఐక్యతను సాధించిన మహానేత పటేల్

భీమవరం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి):ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతను సాధించిన మహానేత అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయక మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. పటేల్ 150వ జయంతి మాసోత్సవాలు సందర్భంగా జాతీయ సమైక్య దినోత్సవంలో భాగంగా నిర్వహించిన ర్యాలీని దంతులూరి నారాయణరాజు కాలేజ్ వద్ద ఆయన ప్రారంభించారు. ముందుగా రామకృష్ణా సభాభవనంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు. అనంతరం కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ భీమవరం పాత బస్టాండ్ వరకు సాగింది. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి ర్యాలీ చివరి వరకు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, పార్టీ జిల్లా కార్యదర్శి కె.వినోద్ కుమార్ వర్మ, డీఎన్ఆర్ కాలేజ్ వైస్ ప్రెసిడెంట్ పాండురంగరాజు తదితరులు పాల్గొన్నారు



రైల్వేలైన్ల కింద ఏర్పాటుకు సిద్ధంగా ఉంచిన పైపులు

తుది దశకు రెండవ సమ్మర్ స్టోరేజ్

పైపులైన్ పనులు

రైల్వే, హైవే అనుమతులకు ప్రతిపాదనలు

తాడేపల్లిగూడెం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేస్తున్న రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పైపులైన్ పనులు తుది దశకు చేరాయి. ఎంతో కాలంగా వేసవిలో పట్టణ వాసులకు నెలకొంటున్న నీటి కష్టాలకు తీరినట్లే. ఇప్పటికే రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను కుంచనపల్లిలోని కడియపు చెరువులో ఏర్పాటు చేశారు. ఈ చెరువుకు ఏలూరు కాలువ నుంచి నీటిని తీసుకురావడం కోసం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి పాత పంపుల చెరువుకు అనుసంధానం చేసే విధంగా పైపులైన్ వేస్తున్నారు. 7 కిలో మీటర్ల పొడవున పైపులైన్ ఏర్పాటు కోసం రూ. 41కోట్లు విడుదలైంది. దీనిలో భాగంగా కడియపు చె రువు నుంచి పాత పంపుల చెరువుకు అనుసంధానం చేసే పైపులైన్ ఏర్పాటు పనులు 90శాతం పూర్తి కావచ్చాయి. ఇక హైవే కింద నుంచి పైపులైన్ నడిపే పనులే మిగిలాయి. ఇటు కడియపు చెరువు నుంచి ప్రత్తిపాడు రైల్వే ట్రాక్ వరకు పైపులైన్ పనులు పూర్తి చేశారు. ఇక్కడ రైల్వే అనుమతికోసం పెండింగ్‌లో ఉంది. ఈ రెండు అనుమతుల కోసం ప్రతిపాదనలను పంపారు. ఇవి పూర్తి అయితే పైపైలైన్ నిర్మాణం పనులు పూర్తి అయినట్లే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తాడేపల్లిగూడెంలో ఉన్న మంచి నీటికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. దీనిలో భాగంగా తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కుంచనపల్లిలో ఉన్న కడియపు చెరువులో 54 ఎకరాలను కేటాయించారు. దీనిలో భాగంగా ట్యాంక్ తవ్వకం పనులు పూర్తికావచ్చాయి. ఈ చెరువు నిర్మాణానికి రూ. 32 కోట్లు కేటాయించారు. ఈ చెరువుకు ఉన్న గట్టును పటిష్ఠం చేయడంతో పాటు రిటర్నింగ్ వాల్, లూజ్‌వాటర్ పోయేందుకు ప్రత్యేకంగా ప్రత్యేకంగా కాలువ తవ్వకం పూర్తి చేశారు. కడియపు చెరువు పూర్తి అయితే 2050 నాటికి జనాభాకు కూడా సరిపోయే విధంగా ప్రణాళిక వేశారు.

ప్రాబ్లమ్ జోన్



దొంగరావిపాలెం జాతీయ రహదారి సెంటర్‌లో బస్ కోసం వేచిచూస్తున్న ప్రయాణికులు



అయినపర్రులో పేరుకుపోయిన చెత్త



ఆకివీడులో ప్రయాణికులకు నీడలేని ఒకటవ ప్లాట్ ఫాం

సమస్యలతో సహవాసం

గ్రామాల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదు. బస్ షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు, అపారిశుధ్యం, చిట్టడవుల్లా పెరిగిపోతున్న పొదలు, రైల్వే స్టేషన్లలో సమస్యలు పరిష్కరించాలని ప్రజలుకోరుతున్నారు.



తాడేపల్లిగూడెంలోని పోలీస్‌ఐలాండ్ వద్ద నిరుపయోగంగా ఉన్న సబ్‌కంట్రోల్ రూమ్

నిరుపయోగంగా పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్

తాడేపల్లిగూడెం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి గూడెంలోని పోలీస్ ఐలాండ్ వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్ నిరుపయోగంగా ఉంది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాల్లో పోలీస్ సేవలకు ఉపయో గంగా ఉంటుందనే ఉద్దేశంతో అప్పట్లో ఏర్పాటు చేశారు. దీన్ని అట్టహాసంగా అప్పటి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాగా ఉండగా దీన్ని ప్రారంభించారు. ఇది ఏర్పాటు చేసి సుమారు 15 సంవత్సరాలు కావస్తుంది. అప్పటి నుంచి దీని ఉపయోగించిన దాఖలాలు లేవు. ఇటీవల దీనికి రంగులు కూడా వేయించి ప్రస్తుత ఎస్పీ చేతులు మీదుగా ప్రారంభించారు. అయినా దీనికి ఇంకా మోక్షం రాలేదు.

ఎండుతూ.. తడుస్తూ..

పెనుగొండ, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): దొంగరావిపాలెం జాతీయ రహదారి బ్రిడ్జికి సమీపంలో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తున్నారు. నిత్యం ఈ రహదారి మీదుగా సిద్ధాంతం, నడిపూడి, ములపర్రు, ఆచంట తదితర ప్రాంతాల నుంచి తణుకు, తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, హైదరాబాద్ వైపు వెళ్లాలంటే ఈ సెంటర్ నుంచే ప్రయాణం సాగించాల్సి ఉంటుంది. విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు ఈ సెంటర్‌లో నిలవ నీడ లేక అవస్థలు పడుతుంటారు. అందులోకి ఈ సెంటర్ చాలా భయంకరంగా నిత్యం ప్రమాదాలుజరిగే ప్రదేశం కావడంతో ఈ ప్రదేశంలో వేచి ఉండేంకు భయంభయంగా గడుపుతారు. బస్ షెల్టర్ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గ్రామాల్లో అపారిశుధ్యం

ఇరగవరం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో గత కొద్ది రోజుల నుంచి చెత్తను తరలించకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నది. పేకేరు, రేలంగి, ఓగిడి, ఏలేటిపాడు, అయినపర్రు తదితర గ్రామాల్లో రహదారుల పక్కన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు చెత్త కుళ్లడంతో తీవ్ర దుర్వాసన వస్తుందని ప్రయాణికులు, గ్రామస్థులు తెలిపారు. దోమల బెడద కారణంగా రాత్రుళ్ళు కంటి నిండా నిద్ర కరువైందని చెబుతున్నారు. చెత్తను పందులు, కుక్కలు చిందరవందర చేయడంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయని వాపోతున్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, సంచులను పశువులు తినడంతో చనిపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆకివీడు రైల్వే స్టేషన్‌లో సమస్యల హోల్ట్

ఆకివీడు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో సమస్యలు కోకొల్లలు. ఆదాయంపై అధికారులు చూపుతున్న శ్రద్ధ వసతులపై చూపడంలేదనే విమర్శలు వినపడుతున్నాయి. స్థానిక స్టేషన్ పరిధి మీదుగా పాసింజర్లు, ఎక్స్‌ప్రెస్‌లు యాభై వరకు రాకపోకలు సాగిస్తున్నాయి. గుడ్స్ బండ్లు అధికంగా తిరుగుతున్నాయి. ఒకటి, రెండు ప్లాట్ ఫాంల దగ్గర పూర్తిగా షెడ్లు లేకపోవడంతో ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వానలకు తడుస్తున్నారు. షెడ్లు లేకపోవడంతో సమీపంలోని షెడ్లలో నిరీక్షించి రైలు వచ్చే సమయానికి పరుగెత్తుకొని వెళ్ళే సరికి కదిలిపోతు ండడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. మరుగుదొడ్ల గదులకు తాళాలు వేసి ఉండడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు వసతులు సక్రమంగా లేదంటున్నారు. టాటానగర్ నుంచి ఎర్నాకులం రాకపోకలు సాగించే రైలు ఆకివీడులో నిలుపదల లేకోవడంతో విద్యార్థులు, వర్తకులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. స్టేషన్ పరిధిలో లిఫ్ట్ నిర్మాణం పునాదుల్లో నిలిచిపోయి ఏళ్లు గడుస్తున్నది. వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు తీర్చడానికి వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని కోరుతున్నారు.

బొండాడ కాలువ షట్టర్లు శిథిలం

కాళ్ళ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): వేలాది ఎకరాల ఆయకట్టు భూములకు సాగు నీరందించే బొండాడ పంట కాలువపై షట్టర్లు శిథిలం కావడంతో నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. కాళ్ళ మండలంలో సుమారు 10 గ్రామాలకు తాగు, సాగునీటిని అందించే ఈ కాలువని ఇటీవలే ప్రక్షాళన చేశారు. అయితే ఎల్ఎన్ పురం గ్రామం వద్ద ఈ పంట కాలువపై ఎన్నో ఏళ్ళ క్రితం నిర్మించిన షట్టర్లు తుప్పుపట్టి శిథిలావస్థకు చేరాయి. కొత్త షట్టర్లను ఏర్పాటు చేసేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు ఏ చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. వంతుల వారీ సమయంలో, అదేవిధంగా ముంపు సమయంలో నీటి ప్రవాహానికి ఇబ్బందులు పడాల్సి వస్తోందని, అధికారులు వెంటనే స్పందించి నూతన షట్టర్లు నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై ఇరిగేషన్ ఏఈ ఫణిశంకర్‌ను వివరణ కోరగా షట్టర్లు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించామన్నారు.



ఎల్ఎన్ పురం వద్ద శిథిలావస్థకు చేరిన షట్టర్లు

ఒకటి నుంచి పిప్పర- భీమవరం రోడ్డుపై
వాహనాల రాకపోకలు నిలిపివేత

భీమవరం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): భీమవరం - పిప్పర రహదారిలో భారీ వాహనాల రాకపోకలు వచ్చేనెల 1 నుంచి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జిల్లా రహదా రులు, భవనాల శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. భీమవరం - పిప్పర రహదారిలో గరగపర్రు గ్రామంలో ఉండి కాలువపై వంతెన శిథిలావస్థలో ఉన్న కారణంగా భారీ వాహనాలు రాకపోకలు నిషేధించడం జరిగిందన్నారు. భారీ వాహనదారులు భీమవరం నుంచి తాడేపల్లిగూడెం- తాడేపల్లిగూడెం నుంచి భీమవరం ప్రయాణించుటకు ఈ క్రింది ప్రత్యామ్నాయ రహదారులు వినియోగించుకోవ లసిందిగా ఆయన కోరారు. ఉండి నుంచి గణపవరం, పిప్పర మీదుగా తాడేపల్లిగూడెం. అలాగే పాలకోడేరు, అత్తిలి, పిప్పర మీదుగా తాడేపల్లిగూడెం. పిప్పర నుంచి గణపవరం, ఉండి మీదుగా భీమవరం మరియు పిప్పర నుంచి అత్తిలి మీదుగా భీమవరంకు ప్రత్నామ్నాయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

నేటి నుంచి వెటర్నరీ పాలిటెక్నిక్ క్రీడలు

తాడేపల్లిగూడెం రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి):వెంకట్రామన్నగూడెం శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్శిటీ పరిధిలోని పది పాలిటెక్నిక్ కళాశాలల స్పోర్ట్స్, గేమ్స్, కల్చరల్ మీట్ మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్టు ప్రిన్సిపాల్ వి.సమత తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వర్శిటీ వైస్ చాన్సలర్ జేవీ రమణ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని వివరించారు. ఈ పోటీలకు 250 మంది పాల్గొంటారని తెలిపారు.


సెలక్షన్స్‌కు విచ్చేసిన క్రీడాకారులు

ఉమ్మడి పశ్చిమ గోదావరి క్రికెట్ ఎంపికలు

పెదవేగి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ప్రతిభ ఉంటే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అందుకునే వీలుంటుందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) జిల్లా కార్యదర్శి మల్లేశ్వరరావు అన్నారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 14, 17ఏళ్ల విభాగం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా క్రికెట్ జట్ల ఎంపిక పోటీలు పెదవేగి మండలం వంగూరులోని ఏఎస్ఎం క్రికెట్ అకాడమిలో సోమవారం జరిగాయి. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా నలు మూలల నుంచి 250మంది క్రీడాకారులు హాజరై తమ ప్రతిభను కనబర్చారు. ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లేశ్వరరావు మాట్లాడుతూ 14ఏళ్ల, 17ఏళ్ల విభాగంలో ఒక్కో జట్టుకు 18 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ ఎంపిక పోటీల్లో పీడీలు మల్లిఖార్జున్, నరసింహరాజా, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.


గణపవరం - భీమవరం రహదారిపై బైఠాయించిన అఖిలపక్ష నేతలు

గణపవరాన్ని పశ్చిమలోనే కొనసాగించాలి

గణపవరం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలోనే కొనసాగించాలని, ఏలూరుజిల్లాలో విలీనం చేయవద్దని డిమాండ్ చేస్తూ గణపవరం తాహసీల్దార్ అప్పారావు, ఎంపీడీవో బేబి శ్రీలక్ష్మిలకు వినతిపత్రాలు అందజేశారు. సోమవారం అఖిలపక్ష నేతలు ఊరేగింపుగా తహసీల్దార్ కార్యాలయనికి తరలివచ్చి వినతిపత్రం అందించిన అనంతరం గణపవరం, భీమవరం రహదారిపై బైఠాయించారు. భీమవరం జిల్లా కేంద్రానికి 20కిలోమీటర్ల దూరంగా ఉందని, ఏలూరు 70కిలోమీటర్ల దూరం ఉండటం వలన అన్ని విధాల ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు ఆ వినతిపత్రంలో వివరించారు. కార్యక్రమంలో టీడీపీ గణపవరం మండల అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు, టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యాళ్ల సుబ్బారావు, బీజేపీ నాయకుడు నంద్యాల రామలింగరాజు, రైతు సంఘం నాయకుడు కూసంపూడి జగపతిరాజు, గణపవరం మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు ముచ్చర్ల వేణు, టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షుడు కాపారం చిన్న, టీడీపీ లీగల్ అడ్వైజర్ ఉద్దరాజు దినేశ్‌వర్మ, వైసీపీ నాయకులు చింతపాటి వేణురాజు, నడింపల్లి సోమరాజు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేస్తాం


నాయకులతో మాట్లాడుతున్న పరిశీలకులు థావర్

ఏలూరు రూరల్, నవంబరు 24, (ఆంధ్రజ్యోతి): జిల్లా కమిటీలను పటిష్టంగా తీర్చిదిద్దడం, పార్టీ శ్రేణులలో సమన్వయం పెంచడం, సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఏఐసీసీ కార్యదర్శి, ఏలూరు జిల్లా పరిశీలకుడు ప్రవీన్ దావర్ పేర్కొన్నారు. ఏలూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం సంస్థాగత ఎన్నికల నిమిత్తం పార్టీ శ్రేణులతో సమీక్షించారు. డీసీసీ అధ్యక్షుడు రాజనాల రామోహ్మన్‌రావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు. నియోజకవర్గాల వారీ సమావేశాలు ఏర్పాటు చేసి, కమిటీలను మరింత పటిష్టం చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతను పెంచడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. పీసీసీ ఇన్‌చార్జి పాలకవర్మ, పీసీసీ ప్రతినిధులు మొవ్వ మోహన్‌రావు, కొండనుకొండ శివాజీ, పెద్దిరెడ్డి సుబ్బారావు, ఆలపాటి నరసింహమూర్తి, ఎలిజ, బొద్దు నోబుల్, బండి విజయ్ పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ ఇప్పించాలంటూ వినతి


చిరంజీవి

ఆకివీడు రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కుమారుడికి వికలాంగ సర్టిఫికెట్ ఇప్పించాలంటూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి పీజీఆర్ఎస్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఆకివీడు మండలం సిద్ధాపురం శివారు కళింగగూడెం గ్రామానికి చెందిన ఉప్పాడ అయ్యప్ప తెలిపిన వివరాల ప్రకారం తన కుమారుడు చిరంజీవి(7) పుట్టుకతోనే ఒక కిడ్నీతో జన్మించాడు. అప్పటి నుంచి బాలుడి ఆరోగ్యం సరిగా ఉండటం లేదని వాపోయారు. ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని డాక్టర్లు అందించిన రిపోర్టులను తీసుకుని 'సదరం అపాయింట్‌మెంట్' కోసం స్లాట్ బుక్ చేసుకోవడానికి ఎన్నిసార్లు ప్రయత్నించినా అవడం లేదని వాపోయారు. తన కుమారుడి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించి సదరం సర్టిఫికెట్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ని కోరినట్లు ఆయన తెలిపారు.

సమస్యలు పరిష్కరిస్తా : నాదెండ్ల


ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల

భీమడోలు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఉన్న ఇబ్బందులు, సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటన నేపథ్యంలో ఆ కార్యక్రమానికి వెళుతూ గుండుగొలను రహదారిపై ధాన్యం పట్టుబడులు చేస్తున్న రైతులను మనోహర్ పలకరించారు. ధాన్యం కొనుగోలులో ఉన్న ఇబ్బందులపై ఆరా తీశారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అందుతున్నదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. మంత్రికి ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు.



ఆందోళన చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

సమగ్రశిక్షా ఉద్యోగుల ధర్నా

ఏలూరు రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు జిల్లా సమగ్ర శిక్ష జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి డీఆర్వోకి వినతిపత్రం సమర్పించారు. జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు డీఎన్ వీడి ప్రసాద్, రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ వాసా శ్రీనివాసరావు, జిల్లా చైర్మన్ వినోద్ మాట్లాడుతూ 21 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని, రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. పార్ట్‌టైమ్ ఉద్యోగులను ఫుల్ టైమ్‌గా మార్చి, జిల్లాలో సీఆర్పీలను వందల కిలోమీటర్లు దూర ప్రాంతాలకు బదిలీ చేయడాన్ని ఆపాలన్నారు. ధర్నాకు మద్దతుగా యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రవికుమార్, ఎంఈవో సబ్బితి నరసింహమూర్తి, జంగం రవీంద్ర, ఏపీఎన్ భాస్కర్, ఎ సర్వేశ్వరరావు తదితరులు మద్దతు ఇచ్చారు. జేఏసీ నాయకులు కమలాకర్, మణికంఠ లక్ష్మి పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద పీడీఎస్‌యూ ఆందోళన

107, 108 జీవోలను రద్దు చేయాలి

బుట్టాయగూడెం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణం విడుదల చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇ.భూషణం మాట్లాడుతూ వైద్య విద్యను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల పేద విద్యార్థులు, ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. తక్షణమే 107, 108 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టీ బాలుర కళాశాల వసతి గృహం శిథిలావస్థకు చేరడంతో నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. అనంతరం డీటీ పి.రమేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా ఉపాధ్య క్షుడు బన్నె వినోద్, కె.తరుణ్ తదితరులు పాల్గొన్నారు.


డీఈవోకు ఫిర్యాదు చేస్తున్న ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు

ఆ టీచర్లకు మినహాయింపు నివ్వాలి : ఏపీటీఎఫ్

ఏలూరు అర్బన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్కూల్/క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు జరిగే రోజున అనారోగ్యంతో వున్నప్పటికీ టీచర్లకు సెలవు ఇవ్వకుండా విద్యాధికారులు ఇబ్బందులకు గురిచేయడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనేనని అభ్యంతరం వ్యక్తం చేస్తూ సోమవారం డీఈవో వెంకటలక్ష్మమ్మకు ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు ఫిర్యాదు చేశారు. వివరాలను సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామారావు, ప్రకాశరావు మీడియాకు తెలిపారు. కాంప్లెక్స్ సమావేశాల నుంచి ఎవరికీ మినహా యింపు లేదని జిల్లాలో క్షేత్రస్థాయి విద్యాధికారులు సొంత అజెండాను అమలు చేయడం సరికాదని, దీనివల్ల ముఖ్యంగా మహిళా ఉపాధ్యా యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. అత్యవస రమైన వారికి కాంప్లెక్స్ సమావేశం రోజున సెలవు మంజూరు చేసేలా హెచ్ఎంలు, ఇతర విద్యాధికారులకు సూచనలివ్వాలని డీఈవోను అభ్యర్థించారు. పదోతరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం గతేడాది అమలు చేసిన వందరోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ సెలవుదినాల్లో సైతం విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు ఇంతవరకు సీసీఎల్స్‌ను మంజూరు చేయలేదన్నారు. పలు విషయాలపై టీచర్లు అందజేస్తున్న అర్జీలను పరిష్కరించకుండా డీఈవో కార్యాలయంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరామన్నారు. మెగా డీఎస్సీ-2025 రిక్రూట్‌మెంట్‌లో నియమితులైన టీచర్లకు లీప్ యాప్‌లో సెలవులను ఎనేబుల్ చేయనందున మాన్యువల్‌గా సెలవులు మంజూరుచేసేలా హెచ్ఎంలకు ఆదేశాలివ్వాలని కోరారు. డీఈవోను కలిసిన సంఘ నాయకుల్లో రంగావలి, ప్రకాష్‌రావు, కొండయ్య, సుబ్బారావు ఉన్నారు.

క్షీరారామంలో రుద్రాభిషేకం



పాలకొల్లు అర్బన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక పంచారామ క్షేత్రం క్షీరా రామ లింగేశ్వర స్వామి వారికి సోమవారం సంద ర్భంగా రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తు లు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించు కు న్నారు. సప్త సోమవారాలు, సప్త ప్రదక్షిణల కార్యక్రమంలో 600 మంది భక్తులు మాడ వీధుల్లో ప్రదక్షణలు చేసి, స్వామివారి పూజల్లో పాల్గొన్నారు. ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది, ట్రస్టీలు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా కోడిగట్టున ఉన్న శంకర మఠంలో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరునికి, 24వ వార్డు శంభన్న అగ్రహారంలోని శంభేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు.


శ్రీనివాసరావు పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న సోమసుందర్

సీనియర్ పాత్రికేయుడు శ్రీనివాసరావు కన్నుమూత

నిడమర్రు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, ఉంగుటూరు సీనియర్ పాత్రికేయుడు, న్యాయవాది గుత్తికొండ శ్రీనివాసరావు(55) అనారోగ్యంతో సోమవారం కైకరంలోని తన స్వగృహంలో మృతి చెందారు. కొన్నేళ్లుగా ఆయన మూత్ర పిండాల వ్యాధికి చికిత్స పొందుతున్నారు. ఆయనకు భార్య శశి, ఇద్దరు కుమారులు నరేశ్, సాయి వున్నారు. సుదీర్ఘకాలంగా పాత్రికేయ వృత్తిలో వున్న ఆయన ఉంగుటూరు ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. ఆయన మృతికి ఐజేయూ జాతీయ ప్రధాన కార్యదర్శి దూసనపూడి సోమ సుందర్, బి.హరిబాబు, పాత్రికేయులు డి.రామకృష్ణ, ఈశ్వర్ కుమార్, కిశోర్, అడపా మాణిక్యాలరావు, పీపీ సత్యనారాయణ, ముప్పన భుజంగరావు, విశ్రాంత న్యాయమూర్తి బొమ్మిడి అప్పారావు సంతాపం తెలిపారు.

హాసిని వైద్యానికి సహకారం అందిస్తాం: జేసీ


హాసినిని పరామర్శిస్తున్న జేసీ

భీమవరం టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం మాగంటి అన్నపూర్ణ దేవి మున్సిపల్ హైస్కూల్లో ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థిని హాసినిని సోమవారం ఆమె తల్లిదండ్రులు అంబులెన్స్‌లో భీమవరం కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌కు తీసుకువచ్చి ఆందోళన చేశారు. జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వయంగా అంబులెన్స్ దగ్గరికి వెళ్లి హాసిని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రమాదంలో హాసినికి రెండు కాళ్లు విరిగి, దవడ ఎముకకు గాయమైందని ఇప్పటి వరకు వైద్యం కోసం చాలా డబ్బులు ఖర్చు అయ్యాయని, ఇక వైద్య ఖర్చులు భరించలేమని, ప్రభుత్వం తరపున వైద్యం అందించేలా సహాయం చేయాలని ఆమె తల్లిదండ్రులు జేసీని వేడుకోగా పాపకు ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా మెరుగైన వైద్యం అందేలా చూస్తామన్నారు. అలాగే ఇప్పటి వరకు పాప వైద్యఖర్చుల బిల్లులు సమర్పిస్తే స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి సీఎం సహాయనిధి మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలో మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్‌ను ఆదేశించారు.

విర్డ్ ఆసుపత్రిలో ఎండోస్కోపీ శస్త్రచికిత్సలు

ద్వారకాతిరుమల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల విర్డ్ ఆసుపత్రిలో సోమవారం ఎండోస్కోపీ విధానంలో శస్త్ర చికిత్సలను నిర్వహించారు. ప్రముఖ వెన్నుముక శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కె సతీష్, డాక్టర్ సాయి సందీప్‌తో కూడిన వైద్యుల బృందం ముగ్గురికి శస్త్ర చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ రాజా ఎస్వీ సుధాకరరావు మాట్లాడుతూ ఇక నుంచి ఎండోస్కోపీ విధానంలో వెన్నుముక శస్త్ర చికిత్సలు విర్డ్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయన్నారు. ట్రస్టీలు నారాయణమూర్తి ఎస్వీనివృతరావు, ఈవో మూర్తి, వైద్యులు భవ్యచంద్, హమీద్, బాలాజీ, పివి నాగేంద్రబాబు, సింధు, రమ్య, మహిత తదితరులు పాల్గొన్నారు.


చోరీకి గురైన ఇల్లును పరిశీలిస్తున్న సీఐ యాదగిరి

నరసాపురంలో తాళం వేసిన రెండు ఇళ్లల్లో చోరీలు

నరసాపురం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నరసాపురం పట్టణంలో తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా చోరీలు జరుగుతున్నాయి. కొంత కాలంగా ఈ చోరీలు ఆగినా మళ్లీ ఆదివారం రాత్రి రెండు ఇళ్లల్లో వరుస చోరీలు జరిగాయి. పట్టణంలోని తులసీ ఆస్పత్రికి ఎదురుగా ఉంటున్న ఇంట్లో నివాసముంటున్న సుబ్బలక్ష్మి హైదరాబాద్ వెళ్లింది. ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు ఆమెకు సమాచారమిచ్చారు. ఆమె పోలీసులకు సమాచారమిచ్చింది. దీన్ని దర్యాప్తు చేస్తున్న సమయంలోనే సిద్దానివారి వీధిలో సిద్దాని శ్రీనివాస్ యాత్రల నిమిత్తం ఉత్తర భారతదేశం వెళ్లారు. తాళాన్ని పగలగొట్టి చోరీ చేశారు.ఉదయం తలుపుతీసి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు శ్రీనివాస్‌కు సమాచారమిచ్చారు. వెంటనే ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఇళ్లను సీఐ యాదగిరి, సిబ్బంది పరిశీలించారు. అయితే సుబ్బలక్ష్మి ఇంట్లో ఏమీ పోలేదని సీఐ చెప్పారు. శ్రీనివాస్ మాత్రం యాత్రలో ఉన్నందున ఏమేరకు పోయిందన్న విషయాన్ని ఫిర్యాదు చేయలేదన్నారు. క్లూస్ టీమ్‌ను రప్పించి దొంగల కోసం దర్యాప్తు చేస్తున్నారు. పరిసరాల సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం


సాయి గణేశ్ మృతదేహం

మొగల్తూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): పేరుపాలెం బీచ్‌లో ఆదివారం సముద్ర స్నానం చేస్తుండగా గల్లంతైన యువకుడి మృతదేహం సోమవారం లభ్యమైంది. ఏలూరులోని కొత్తపేటకు చెందిన మునగాల సాయి గణేష్(19) ఆదివారం తన స్నేహితులతో కలిసి బీచ్‌కు వచ్చాడు. సముద్ర స్నానం చేస్తుండగా అలల ఉధృతికి గల్లంతైన విషయం విదితమే. సోమవారం మోళ్ళపర్రు తీరంలో గణేష్ మృతదేహం కొట్టుకు రావడంతో పోస్టుమార్టం నిమిత్తం నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఎస్ఐ వై.నాగలక్ష్మి కేసు నమోదు చేశారు.

ఎంఎల్ఎస్ పాయింట్‌లో విజిలెన్స్ తనిఖీలు

జంగారెడ్డిగూడెం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్‌లో విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొడౌన్ రికార్డులు పరిశీలించగా బియ్యం, పంచదార, కంది పప్పు, నూనె వంటి సరుకుల్లో వ్యత్యాసం గుర్తించారు. ఆన్‌లైన్ ప్రకారం ఉండాల్సిన సరుకులకంటే అదనంగా ఉందని విజిలెన్స్ తహసీల్దార్ కన్యాకుమారి తెలిపారు. నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. విజిలెన్స్ ఎస్.ఐ. రంజిత్, గొడౌన్ ఇన్చార్జి వెంకటేశ్, స్థానిక సీఎస్ డీటీ వెంకటేశ్వరరావు ఉన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

ఏలూరు క్రైం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మాటామాటా పెరిగి అకస్మాత్తుగా బాదంసీసాతో ఒక యువకుడిని పొడిచి హతమార్చిన వ్యక్తిపై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ ఏలూరులోని రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2023సెప్టెంబరు 14న ఏలూరు మరడాని రంగారావు కాలనీకి చెందిన రామాయణపు గోపీనాథ్ అలియాస్ గోపీ(22) చిరంజీవి బస్టాప్ వద్ద రోడ్లుపైన ఉండగా ఏలూరు దక్షిణపు వీధి జేపీ కాలనీకి చెందిన యర్రా గోవిందు అక్కడకు వచ్చి భార్య పిల్లలను వదిలివేసి రోడ్లపైన ఎందుకు తిరుగుతున్నావని ప్రశ్నించాడు. దాంతో గోపీనాథ్‌కు, గోవిందుకు మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన గోవిందు తన సైకిల్‌కి ఉన్న బాదం సీసా పగులగొట్టి మెడపై పొడిచి వెళ్లిపోయాడు. రక్తపు మడుగులో అక్కడే పడిపోయాడు. గోపీనాథ్ తండ్రి రామాయణపు అప్పారావు వెళ్లి తన కుమారుడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటనపై ఏలూరు వన్‌టౌన్ ఎస్ఐ ఎస్.రామకృష్ణ కేసునమోదు చేయగా అప్పటి వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ కేసు దర్యాప్తు చేసి నిందితుడైన గోవిందును అరెస్టు చేశారు. ఈ కేసు ఏలూరులోని రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో విచారణ సాగింది. నిందితుడైన యర్రా గోవింద్‌పై నేరం రుజువుకావడంతో జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని సోమవారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకుంటే మరో మూడు నెలల శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు.

మూర్ఛబోయిన బాలుడు ఆస్పత్రికి తరలింపు



జంగారెడ్డిగూడెం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): స్థానిక ఊరచెరువు ప్రాంతంలో మూర్ఛ వ్యాధితో కొట్టుమిట్టాడుతున్న ఓ గుర్తు తెలియని బాలుడిని సోమవారం అదే ప్రాంతానికి చెందిన తాడేపల్లి ఉమాదేవి అనే మహిళ అంబులెన్స్‌కు సమాచారమివ్వడంతో ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు. స్థానిక మహిళ ఉమాదేవి మాట్లాడుతూ బాలుడు కోలుకున్నాక వివరాలు సేకరించినట్లు తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన బాలుడు అనువుడిపూడి కృష్ణనాగ అన్నపూర్ణాచారిగా తెలిసిందన్నారు.బాలుడి తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందారని, ప్రస్తుతం తన బామ్మ, మావయ్య, చిన్నాన్న చూస్తున్నారని బాలుడు తెలిపాడు. బాలుడు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు అతని బంధువులకు ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు ఉమాదేవి తెలిపారు. కొద్ది రోజుల కిందట బాలుడు ఇంటి నుంచి పారిపోయి ఇక్కడకు వచ్చినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని ఉమాదేవి తెలిపింది.

రొయ్యల చెరువులో విష ప్రయోగం!

ఆకివీడురూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆకివీడు మండలం కుప్పనపూడిలో సోమవారం తెల్లవారు జామున రొయ్యల చెరువులో విషం కలపడంతో రొయ్యలు చనిపోయాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కుప్పనపూడి నలది సూర్యనారాయణ రొయ్యల చెరువు లో గుర్తు తెలియని వ్యక్తి విషం కలపడంతోద్వారా 35 కౌంట్‌తో ఉన్న సుమారు 2.5 టన్నుల రొయ్యలు చనిపోయాయి. రైతుకు సుమారు రూ.10 లక్షల నష్టం వాటిల్లింది. దీనిపై ఆకివీడు ఎస్ఐ హెచ్.నాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.


విషం కలిసిన చెరువు

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

చాట్రాయి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని జనార్ధనవరంలో గూంట్రు నాగేశ్వరరావుకు చెందిన సుమారు రూ. 70 వేలు విలువైన పాడి గేదె సోమవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. వ్యవసాయ భూమిలో ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ వైరు లూజై నేలకు కొద్ది ఎత్తులో వేలాడుతుండగా, మేతకు వెళ్లిన పాడిగేదె వేలాడుతున్న కరెంట్ వైరుకు తగలడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ వైరు వేలాడుతున్న విషయం విద్యుత్ అధికారులకు తెలిపినా పట్టించుకోకపోవడంతో ప్రమాదం జరిగిందని, తనకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

యువకుడి ఆత్మహత్య

ఏలూరు క్రైం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో ఒక యువకుడు చీరతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు ఆర్ఆర్‌పేటలోని గాడివారి వీధికి చెందిన గేదెల సాయికిరణ్(33)కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య తన ఇద్దరు పిల్లలు తీసుకుని పుట్టింటికి వెళ్లింది. మానసికంగా వేదనకు గురైఆదివారం అర్ధరాత్రి తన ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సమాచారం ఏలూరు టూటౌన్ పోలీసులకు అందడంతో సీఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

రైలు నుంచి జారిపడి గాయాలు

ఏలూరు క్రైం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): వేగంగా వెళ్తున్న రైలు నుంచి జారిపడి ఒక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. విజయనగరానికి చెందిన పతివాడసాయి(30) విజయవాడ నుంచి విజయనగరానికి వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఎక్కి విజయనగరం వెళ్తున్నాడు. మార్గమధ్యలో ఏలూరు సమీపంలోని సత్రంపాడు సోమవారం సాయంత్రం 4.30గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి తీవ్ర గాయాలకు గురయ్యాడు. అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఈ ఘటనపై ఏలూరు రైల్వేహెడ్‌కానిస్టేబుల్ కేసు నమోదు చేశారు.

ద్వారకాతిరుమల ఆలయ
రిటైర్డ్ ఈవో మూర్తి మృతి


మూర్తి(ఫైల్)

ద్వారకాతిరుమల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): శ్రీవారి దేవస్థానంలో ఈవోగా, ట్రస్టీగా పలు సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన వీవీఎస్ఎన్ మూర్తి(83) సోమవారం హైదరాబాద్‌లో తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన స్వస్థలం పాలకొల్లు సమీపంలోని రాయకుప్ప గ్రామం కాగా కొన్నాళ్లుగా హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఈయన చిన వెంకన్న ఆలయ ఈవోగా 2002 వరకూ పని చేశారు. అనంతరం దాదాపు రెండేళ్ల పాటు స్పెషల్ ఆఫీసర్‌గా, ఆలయ ధర్మకర్తగా మరో రెండేళ్లు పనిచేశారు. జూన్ 1993లో ఆయన శ్రీవారి దేవస్థానం ఈవోగా నియమితులై ఓ ఏడాది పనిచేశారు. ఆ తర్వాత ఏప్రిల్ 1998నుంచి జనవరి 2000 వరకూ ఆ తర్వాత ఆగస్టు 2000 నుంచి మరో ఏడాది ఈవోగా పనిచేశారు. ఆగస్టు 2001 నుంచి ఆగస్టు 2002 వరకు మరో ఏడాది పని చేసి రిటైర్ అయ్యారు. ఆలయ ప్రత్యేక అధికారిగా సెప్టెంబరు 2002 నుంచి జూన్ 2004 వరకూ పనిచేశారు. అనంతరం 2004 నుంచి రెండేళ్లపాటు ఆలయ ధర్మకర్తగా సేవలందించారు. ఈయన మృతి పట్ల చైర్మన్ రాజా ఎస్వీ సుధాకరరావు, ఆలయ అధికారులు పలువురు ఉద్యోగులు సంతాపం తెలిపారు.

పటిష్టంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు రక్షణగోడ

ఏలూరుటూటౌన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నగరప్రజలకు తాగునీరందించే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు రక్షణ గోడ పటిష్టం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పెదబాబు మా ట్లాడుతూ ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని నగర ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపడతామన్నారు. కృష్ణకాల్వ నుంచి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నీటినితోడే పంపు హౌస్ రక్షణ గోడను పటిష్టం చేస్తామన్నారు.

లేబర్ కోడ్స్ విరమించుకోవాలి

నిడమర్రు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 28 కార్మిక చట్టాలను మర్పు చేస్తూ ఇచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణం ఉప సంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ మండల కమిటీ సమావేశం గోకా సూరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. కార్మికుల పని గంటల పెంచి బానిసలను చేసే చట్టాలను నిలుపుదల చేయాలని పలువురు కోరారు. అలుమోలు బాలయ్య, చల్లారాంబాబు, వలపు రమణ, కోసూరి యేసు పాల్గొన్నారు.

కావ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

జంగారెడ్డిగూడెం రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఆత్మహత్య చేసుకున్న గురుకుల విద్యార్థిని కావ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం జొన్నవారిగూడెం గ్రామంలో టెన్త్ విద్యార్థి కావ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయాలసిస్‌తో బాధపడుతున్న కావ్య తల్లికి వైద్య సేవలందేలా కృషి చేస్తానన్నారు. కావ్య మృతిపై పోలీసులతో దర్యాప్తు చేయిస్తామని హామీ ఇచ్చారు. కొడవటి సత్తిరాజు, నంబూరి రామచంద్రరాజు, మాధవరావు, పరిమి సత్తిపండు, చెరుకూరి శ్రీధర్ పాల్గొన్నారు.

సీలింగ్ భూముల చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమిస్తాం

జంగారెడ్డిగూడెం రూరల్, నవంబరు 24,(ఆంధ్రజ్యోతి): సీలింగ్ భూముల చట్టాన్ని నిర్వీర్యం చేస్తే సహించేది లేదని జిల్లా ఉపాధ్యక్షులు ఎం.జీవరత్నం డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు యాగంటి సీత అధ్యక్షతన మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1974-75 సంవత్సరంలో వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తీసుకొచ్చి లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంచి అసైన్మెంట్ పట్టాలిచ్చారన్నారు. ఆ భూములు లాక్కోవడానికి కుట్రపన్నారని ఆరోపించారు. మండలంలోని పంగిడిగూడెం, కేతవరం, గుర్వాయిగూడెం, మైసన్నగూడెం, పట్టెన్నపాలెం, ఎ.పోలవరం, తాడువాయి, చక్రదేవరపల్లి గ్రామాల్లో ఉన్న ల్యాండ్ సీలింగ్ భూములు, ఎర్రకాలువ ప్రాజెక్టు మిగులు భూములు పేదలకు హక్కులు కల్పించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జోడే సూర్యచంద్రరావు, నిట్ట నాగరాజు, పటాన్ మస్తాన్, ఎం.బాలరాజు, కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గ సభ్యులు

ఏపీ ఎన్జీవోస్ ఏలూరు తాలూకా కార్యవర్గం ఎన్నిక

ఏలూరు రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవో ఏలూరు తాలుకా యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ భవనంలో సోమవారం జరిగాయి. 16 పదవులకు, 3 ఈసీ పదవులకు ఒక్కొక్క నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవమైంది. అధ్యక్షుడిగా జి.శ్రీధర్‌రాజు, అసోసియేట్ అధ్యక్షుడిగా జి.రవికుమార్, ఉపాధ్యక్షులుగా కె.ఎస్.ఆర్ మోహన్, ఆర్.లక్ష్మణ్ కుమార్, వీఎస్ఆర్ గంగాధర్, బి.పవన్‌కుమార్, ఎ.సత్య భారతి, ప్రధాన కార్యదర్శిగా జి.చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా టి.జయరాజు, సహాయ కార్యదర్శిగా పి.శ్రీనివాస్, కె.డేవిడ్ హనన్య, ఎం.సత్తిబాబు, జి.ప్రసాద్, డాక్టర్ సాహిత్య మీనా కుమారి, స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా బి.ప్రభావతి, కేఎస్‌వీఎస్ రామ్మృష్ణ, కె.బాలాజీ ఎన్నికయ్యారు. ఏపీ ఎన్జీవోస్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. కార్యదర్శి రామారావు, జేఏసీ నాయకులు హరనాథ్, నోరి శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా, ఆర్.జగదీశ్వరి సహాయ ఎన్నికల అధికారిగా ఎం.ఝాన్సీ లక్ష్మీబాయి పర్యవేక్షించారు.

పిచ్చిచెట్ల మధ్యలో జాతీయ నాయకుల విగ్రహాలు



లింగపాలెం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన లింగపాలెంలో ఉన్న బి.ఆర్.అంబేడ్కర్, మాజీ ప్రధాని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాల చుట్టూ పిచ్చిమొక్కలు పెరుగుతున్నా పంచాయతీ, ఇతర శాఖల అధికారులు ఎవ్వరూ పట్టించుకోకుండా అవమానిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విగ్రహాల పక్కనే తహసీల్దార్, మండల పరిషత్, వెలుగు, ఎంఈవో, వ్యవసాయ శాఖ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలున్నాయి. ప్రతి రోజూ ఈ విగ్రహాల పక్క నుంచే అధికారులు తమ కార్యాలయాలకు వెళ్తుంటారు. ఈ విగ్రహాల చుట్టూ పిచ్చిమొక్కలు పెరుగుతున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు... ఇప్పటికైనా విగ్రహాల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

ఏలూరు అర్బన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో అరుదైన పుస్తకాల ప్రదర్శన జరిగింది. వివిధ రంగాల్లో నోబెల్ బహుమతి గ్రహీతల జీవితచరిత్రలు, గిన్నిస్, లిమ్కా రికార్డులను ప్రదర్శనకు పెట్టారు. విద్యార్థినులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన ఎం.శ్రీవిద్య, వై.హేమశ్రీదుర్గ, ఎం.శ్రావణి, క్విజ్ పోటీ విజేతలు చాందిని సుల్తానా బృందం, పూజరవీంద్ర బృందం, వక్తృత్వ పోటీ విజేతలు సయ్యద్ రథియామీర్జా, మౌనిక, పూజారవీంద్రలకు బహుమతులు కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ అందజేశారు. జ్ఞానానికి ద్వారాలు గ్రంథాలయాలనేనని ఆమె పేర్కొన్నారు. వైస్‌ప్రిన్సిపాల్ సిస్టర్ సునీలారాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సిస్టర్ సుశీల పాల్గొన్నారు.

గ్రావెల్ తరలింపుపై అధికారులకు ఫిర్యాదు



భీమడోలు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : పోలవరం కుడికాలువ గట్టుపై ఉన్న గ్రావెల్‌ను ప్రైవేటు వ్యక్తులు తరలించుకుపోవడంపై పోలసానపల్లి గ్రామస్థులు అధికారులకు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజాప్రతినిధి భర్త అంబటి నాగేంద్ర ప్రసాద్ అనే వ్యక్తి మరో వ్యక్తితో కలిసి గ్రావెల్‌ను తరలించి వేస్తున్నారని పోలసానపల్లి పంచాయతీ వార్డు సభ్యుడు భీమడోలు రామకృష్ణ ఫిర్యాదు చేశారు.

హెల్ప్‌లెస్ హ్యాండ్స్!

(5వ పేజీ తరువాయి)

అందించాల్సిన సంస్థలకు నిబంధనల ప్రకారం లైసెన్సులతో పాటు క్యాటరింగ్ చేసిన అనుభవం తప్పనిసరిగా ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వ హడావుడి నిర్ణయాలతో ఈ నిబంధనలను ఏమి పట్టించుకోకుండా అధికారులు విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదంటూ విద్యార్థుల సహకారంతో నడుస్తున్న సంస్థకే ఆహార పంపిణీ బాధ్యత అప్పగించడం మరింత వివాదానికి దారి తీసింది. ఒక వైపు ఆహార పంపిణీకి సంబంధించిన అర్హతలు లేకపోవడం, మరోవైపు బిల్లుల చెల్లింపుకు సంబంధించి అవసరమైన జీఎస్టీ తదితరాలు ఆ సంస్థకు లేవనే విషయాన్ని సైతం అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

హెల్పింగ్ హ్యాండ్స్‌ను ముంచేనా.. తేల్చేనా?

ట్రిపుల్ ఐటీ ఉన్నతాధికారుల నిర్ణయం విద్యార్థుల హెల్పింగ్‌హ్యాండ్స్ సంస్థను తీవ్రంగా దెబ్బతీసే పరిస్థితి ఏర్పడింది. వాస్తవంగా ఆ సంస్థలో ప్రతీ విద్యార్థి రూపాయి నుంచి పది రూపాయల వరకు పొదుపు చేసి వితరణగా అందించడం ద్వారా పేద విద్యార్థుల రవాణా సౌకర్యం, ఫీజులు చెల్లింపులో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. అయితే కొందరి అత్యుత్సాహంతో ఎనిమిది వేల మందికి వండి వార్చే బాధ్యత తీసుకోవడంతో సంస్థ తీవ్ర నష్టాల వైపు అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. వాస్తవంగా ప్రతి విద్యార్థికి వారానికి ఐదు రోజులు గుడ్లు, ఒక రోజు మాంసాహారం అందించాలి. ఆదివారం ఒక్కరోజు మాంసాహారం అందించేందుకు దాదాపు 750 కేజీల మాంసం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు ఒక్కొక్క విద్యార్థికి రూ.6.70 పైసలు ఆర్జీయూకేటీ చెల్లిస్తుంది. అయితే పెరిగిన ధరల నేపథ్యంలో ఆర్థిక నష్టాలను అధిగమించేందుకు సంస్థను నడుపుతున్న కొందరు ఫ్యాకల్టీ మాంసాహారం కొనుగోలును గణనీయంగా తగ్గించి కేవలం 600 కేజీలు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో విద్యార్థులకు ఆదివారం ఆహార కొరత ఏర్పడిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

రైతు సంక్షేమమే లక్ష్యం


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే రోషన్

ఏలూరుటూటౌన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి):రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ అన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమం పేరుతో ఈ నెల 24 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమం చేపడుతుందన్నారు. ప్రతీ ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. రైతన్న కోసం కిసాన్ రూమ్ సేవలు తీసుకొచ్చామని, అన్నదాత సుఖీభవ పథకంలో ఏడాదికి రూ.20 వేలు ఇస్తున్నామన్నారు. అదనంగా పడించిన వర్జీనియా పొగాకు కూడా కొనుగోలుకు కేంద్రాన్ని ఒప్పించానని, దీంతో 150 కోట్లు రైతులకు లబ్ధిచేకూరిందన్నారు. సూపర్‌సిక్స్ హామీలన్ని 17నెలల్లోనే అమలు చేసి రికార్డు సృష్టించామన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ రూపాయిన్నరకే విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు తెలిపారు.

రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఇంటింటికీ నాయకులు

అభివృద్ధి పథంలో రాష్ట్రం: రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం రూరల్: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. మండలంలోని వేగవరం గ్రామంలో సోమవారం పర్యటించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


రైతులకు కరపత్రాలు అందజేస్తున్న దృశ్యం

ప్రతీ రైతు ఇంటా మీకోసం

చింతలపూడి: రైతన్న మీకోసం కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ప్రారంభమైంది. వ్యవసాయ శాఖ సిబ్బంది ఆయా పరిధిలోని గ్రామాల్లో పాల్గొని రైతులకు వివరించే కార్యక్రమం నిర్వహించారు. సమ్మెటవారిగూడెంలో మండల వ్యవసాయాధికారి కోటగిరి మురళీకృష్ణ రైతు ఇంట్లో కరపత్రాన్ని అందచేసి దాని వివరాలు తెలిపారు. రైతులను చైతన్యం చేయడం, అన్నదాత సుఖీభవ సబ్సిడీ పథకాల గురించి వివరిస్తారన్నారు. మండలంలోని 20 గ్రామాల్లో ప్రతి రోజూ రెండు వేల మంది రైతులను వ్యవసాయ శాఖ సిబ్బంది కలుస్తారని, ఈ నెల 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.


పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మొక్కుబడిగా పీజీఆర్ఎస్

లింగపాలెం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): లింగపాలెం మండలంలో ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి పలు శాఖల అధికారులు మొక్కుబడిగా వస్తుండగా మరికొందరు అధికారులు వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోతున్నారు. మండల స్థాయిలో దాదాపు ఇరవైకి పైగా శాఖల వరకు పని చేస్తుండగా సోమవారం లింగపాలెంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి కొన్ని శాఖలకు చెందిన అధికారులు మాత్రమే అధికారులు హాజరయ్యారు. వివిధ సమస్యలపై వచ్చే ప్రజలు ఉన్న అధికారులకు ఇచ్చి వెళుతుండగా మరికొందరు అర్జీదారులను పట్టుకుని జిల్లా కార్యాలయాలకు వెళ్తున్నారు. అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అర్జీదారులు కోరుతున్నారు.


సమావేశంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరుద్దాం

దెందులూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి):రోడ్లపై చెత్త వేయకుండా పర్యవేక్షించేందుకు అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తతో పాటు ఐదుగురు సభ్యులతో పారిశుధ్య పరిరక్షణ కమిటీ వేయడం జరిగిందని గాలాయగూడెం పంచాయతీ కార్యదర్శి జె.ఉషారాణి అన్నారు. సోమవారం గాలాయగూడెం పంచాయతీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత, తడి, పొడి చెత్తవేరు చేసి ప్రక్రియతో పాటు గ్రామం శుభ్రంగా ఉంచేందుకు ఈ కమిటీ గ్రామంలో ప్రచారం చేయాలని కార్యదర్శి ఉషారాణి సూచించారు.పచ్చదనం, పారిశుభ్రత కోసం అంతా కలిసి పని చేయాలనిరు. వెల్ఫేర్, డిజిటల్, మహిళా పోలీస్, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



వ్యాయామ కళాశాలలో ఫ్రెషర్స్ డే

దెందులూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నతానియేల్ తెలిపారు. సోమవారం గోపన్నపాలెం 2025-26 సంవత్సరానికి గానుసీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గిరిబాబు, ఎల్.వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పోలిరెడ్డి, ఉపాధ్యాయులు ఈశ్వర కుమార్, సూపరింటెండెంట్ పతాంజలి, జైశ్రీ పాల్గొన్నారు.


సేవలందించిన వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం

పేదలకు ఉచిత వైద్యం

టి.నరసాపురం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని టి.నరసాపురం సొసైటీ చైర్ పర్సన్ జోనుబోయిన సోంబాబు అన్నారు.సోమవారం సొసైటీ వద్ద ఏలూరు కృష్ణ హాస్పిటల్ వైద్య సిబ్బంది ద్వారా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సోంబాబు ప్రారంభించగా వైద్యులు బి.కృష్ణ, సిబ్బందితో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులను సన్మానించారు. పి.చక్రపాణి, వేముల శివయ్య, సొసైటీ సిబ్బంది అనిల్, మౌళి ఉన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బుట్టాయగూడెంలోనే హాస్టల్ ఉండాలి

బుట్టాయగూడెం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): గిరిజన బాలుర కళాశాల భవనాన్ని దూరంగా మార్చాలన్న ప్రతిపాదనను విరమించుకుని బుట్టాయగూడెంలోనే ప్రైవేటు భవనంలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు కె.ఆర్.పురం ఐటీడీఏలో పీవో కె.రాములు నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం బుట్టాయగూడెంలో ఉన్న వసతి గృహం భవనం శిథిలావస్థకు చేరిందన్న కారణంతో ఏడు కిలో మీటర్ల దూరంలో ఎటువంటి ప్రయాణ సౌకర్యంలేని బొత్తప్పగూడెం పాత ఐటీఐ భవనంలో ఏర్పాటు చేయాలన్న అధికారుల నిర్ణయాన్ని జిల్లా కార్యదర్శి కె.లెనిన్ తీవ్రంగా తప్పుబట్టారు. అధికారులు విద్యార్థుల ఇబ్బందులను చూడటంలేదని వాపోయారు. బొత్తప్పగూడెం నుంచి బుట్టాయగూడెంకు ఎటువంటి రవాణా సౌకర్యం లేదని, అల్పాహారం, భోజనాలకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉదయం 8.30 గంటలకే తరగతులు ప్రారంభం అవుతుండగా డిగ్రీ వారికి ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. గతంలో ఐటీఐ విద్యార్థులు కూడా కాలేజికి వెళ్లడానికి నరకయాతన పడ్డారని గుర్తు చేశారు. రవాణా కోసం ఏర్పాటు చేసిన వాహనం కూడా సకాలంలో రావడం లేదని, పరీక్షల సమయంలో మరిన్ని ఇబ్బందులు తప్పవని తెలిపారు. దూరం ప్రాంతంలో కన్నా మండల కేంద్రంలోనే ప్రవేటు భవనంలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యక్షుడు నాగేంద్ర, నాయకులు రాహుల్, మణికంఠ, విజయ్ పాల్గొన్నారు.



బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

బీమా చెక్కు అందజేత

నిడమర్రు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆపద సమయంలో అండగా ఉంటారని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. సోమవారం ఉంగుటూరు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జనసేన క్రియాశీల కార్యకర్తలు ప్రమాద వశాత్తు చనిపోగా వారి కుటుంబాలకు బీమా చెక్కులు పంపిణీ చేశారు. చిలకంపాడుకు చెందిన గాలివెంకట సత్యనారాయణ, అప్పన్నపేట గ్రామానికి చెందిన అజూరి మావుళ్లు, చేబ్రోలు గ్రామానికి చెందిన తుంపల సుభాష్ కుటుంబాలకు జనసేన పార్టీ ప్రమాద బీమా నుంచి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. జనసేన నాయకులు తోట పవన్ పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు ఎమ్మెల్యే ప్రభాకర్ స్వాగతం


పవన్‌కు స్వాగతం పలుకుతున్న చింతమనేని

పెదవేగి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురం వస్తున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఐ.ఎస్.జగన్నాథ పురంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వచ్చిన పవన్ కల్యాణ్‌కు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సోమవారం ఉదయం రాజమండ్రి మధురపూడి విమానాశ్ర యంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పవన్ కల్యాణ్ రాష్ట్రాభివృద్ధికి అందిస్తున్న సేవలను ప్రభాకర్ కొనియాడారు. గ్రామాల అభివృద్ధికి మరింతగా తోడ్పాటునందించాలని పవన్‌కు ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

రైతులకు అభినందన లేఖల అందజేత

పెదవేగి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి):కూటమి ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ పారదర్శక పాలనను అందిస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు సంబంధించి సీఎం చంద్రబాబు పంపించిన అభినందన లేఖలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సోమవారం సాయంత్రం ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పాలన అందిస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో నియోజకవర్గంలో రూ.39కోట్లు రైతుల ఖాతాకు జమ చేశామని చెప్పారు. పథకం అందని అర్హత కలిగిన రైతుల వివరాలను అధికారులకు తెలియపరిస్తే సమస్య పరిష్కరిస్తామని అన్నారు.

జంగారెడ్డిగూడెంలో రేపు జాబ్‌మేళా

జంగారెడ్డిగూడెం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సూర్య కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఎస్.జితేంద్రబాబు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 17కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. 1140 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, పీజీ వంటి విద్యార్హతలున్న 18-35 ఏళ్ల వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 96525 03799, 96663 22032, కమాండ్ కంట్రోల్ నెంబర్లు 87126 55686, 87901 18349, 87901 17279లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

షష్టి ఉత్సవాలకు ఏర్పాట్లు

పెదవేగి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకుని బుధవారం సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలు ముస్తాబవుతున్నాయి. పెదవేగి, సీతాపురం, లక్ష్మీపురం, వేగివాడ తదితర గ్రామాల్లో సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సీతాపురంలోని శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఉండవల్లి వెంకట్రావు మాట్లాడుతూ ఆలయం 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది షష్టి ఉత్సవాలు మరింత ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. కల్యాణం అనంతరం మహా అన్న సమారాధన కూడా ఉంటుందని ఆయన వివరించారు.

నేడు సెమీ క్రిస్మస్ ఆరాధన


దెందులూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): పెదపాడు మండలం పునుకొల్లు సి.ఎస్.ఐ చర్చి ఆవరణలో నాయుడుగూడెం ప్యారిస్ గురువులు రెవ జి.సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం క్రిస్మస్ ఆరాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పునుకొల్లు పౌల్ సి.ఎస్.ఐ సంఘస్థులు తెలిపారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన సెమీ క్రిస్మస్ ఆరాధన జరుగుతుందన్నారు. 20 అడుగుల స్టార్‌ల ఏర్పాటు, క్యాండిల్ సర్వే, సెమీ క్రిస్మస్ కేక్ కటింగ్‌తో పాటు బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రెవ ఫాదర్లు స్టీఫెన్ రాక్, సాల్మన్ రాజ్ ప్రార్థనలు చేస్తారని దైవజనులు ఫాస్టర్ పొలిమెట్ల బాబూరావు తెలిపారు.

దెందులూరు ఎంపీడీవోగా వీర ప్రతాప్



దెందులూరు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): దెందులూరు ఎంపీడీవోగా కె.వీరప్రతాప్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో శ్రీదేవి పదోన్నతిపై ఏలూరు వెళ్లారు. ఇప్పటి వరకు ఇంచార్జి ఎంపీడీవోగా భీమరాజు బాధ్యతలు చూసుకుంటుండగా కర్నూల్ జిల్లా డోన్ మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న కె.వీర ప్రతాప్ పదోన్నతిలో భాగంగా దెందులూరు ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా పలువురు బొకేలను అందజేసి స్వాగతం పలికారు.

ఏలూరు ఎంపీడీవోగా జనార్థన్



ఏలూరు రూరల్ : ఏలూరు ఎంపీడీవోగా ఎ.జనార్దన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా డోన్ మండలం డిప్యూటీ ఎంపీడీవోగా పని చేస్తూ పదోన్నతిపై ఏలూరు ఎంపీడీవోగా బదిలీ చేసింది. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా చేసిన నాగరాజకుమారి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు.

ప్రాథమిక పాఠశాల హెచ్ఎంల సంఘ అధ్యక్షుడికి అభినందన



పెదవేగి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి):ఏలూరు జిల్లా ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడికి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. రామశింగవరం మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం గుంటూరు శ్రీనివాసరావు సంఘ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రామశింగవరం పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాసరావును సహచర ఉపాధ్యాయులు శాలువా, పుష్పగుచ్ఛం అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరసా నాగార్జున, మేకా లక్ష్మీనారాయణ, డి.శ్రీనివాసరావు, లాజరు తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టించమంటే.. తగలబెట్టేస్తున్నారు..

ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు - నిర్మించిన సంపద తయారీ కేంద్రాలు నిర్వీర్యం


రిక్షాలో ఊరిబయట వేస్తున్న చెత్త

లింగపాలెం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పంచాయతీల్లో సంపద తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో సేకరించిన చెత్తను సంపద సృష్టి కేంద్రాలకు తరలించేందుకు రిక్షాలు, ఈ-వాహనాలు ఏర్పాటు చేశారు. అయితే లింగపాలెం మండలంలోని కొన్ని పంచాయతీల్లో సంపద తయారీ కేంద్రాలు అలంకార ప్రాయంగా మారాయి. కొన్ని గ్రామాల్లో సేకరించిన తడి,పొడి చెత్తను సంపద కేంద్రాలకు తరలించకుండా ఊరిబయట, చెరువుగట్లపై పోసి తగలబెడుతుండటంతో సేంద్రియ ఎరువును తయారు చేసి రైతులకు విక్రయించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం నీరుకారిపోతోంది. మరికొన్ని గ్రామాల్లో షెడ్లు నిర్మించినా సంపద సృష్టి కేంద్రాల నిర్వహణను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. చెత్తను తరలించేందుకు ఏర్పాటు చేసిన వాహనాలు కూడా మరమ్మతులకు గురై మూలకు చేరుకున్నాయి. ఒకవైపు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ అంటూ ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా, మరోవైపు తగలబడుతున్న చెత్త నుంచి వస్తున్న పొగను పీల్చడంతో ప్రజలు ఆరోగ్యానికి గురవుతున్నారు. గ్రామాల్లో సేకరించిన వ్యర్థాలను సంపద కేంద్రాలకు తరలించకుండా ఊరి బయట, చెరువుగట్లపై కుప్పలుగా పోసి దహనం చేయడంతో కొందరు అధికారులు ఆ స్వచ్ఛాంధ్రకు తూట్లు పొడుస్తున్నారు. ఈ సంపద సృష్టి కేంద్రాల పనితీరును గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అధికారులు పర్యవేక్షిస్తున్నా కొందరు అధికారులు తమకు పట్టనట్లు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు చెపుతున్నారు. ఈ కోవలోనే ధర్మాజీగూడెంలో చెత్తను రిక్షాల ద్వారా ఊరిబయట వేసి నిప్పుపెడుతున్నారు.


ధర్మాజీగూడెంలో చెత్తకు నిప్పుపెట్టిన దృశ్యం

'వేదిక'కు 7 అర్జీలు

కలిదిండి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి భూ సమస్యలపై ఏడు అర్జీలు వచ్చాయని తహసీల్దార్ రామకృష్ణ తెలిపారు. నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యలపై గ్రామాల్లో భూ రీ సర్వేపై గ్రామసభలు నిర్వహిస్తున్నామని జాయింట్ ఎల్‌పీజీ నంబర్లను సరి చేసుకోవాలన్నారు.

సర్వశిక్షా ఉద్యోగులు విధుల బహిష్కరణ

ముదినేపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తమ దీర్ఘకాలిక డిమాండ్ల పరిష్కారం కోసం సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం ముదినేపల్లి మండలంలోని ఆ శాఖ ఉద్యోగులు తమ విధులను బహిష్కరించారు. ఎంఈవో కార్యాలయంలో విధులు బహిష్కరించి ఏలూరు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాకు తరలి వెళ్లారు. తమకు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, టిఏ, డీఏ లు ఇవ్వాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రచారం లేకుండా సర్వేలంటే ఎలా?

మండల పరిషత్ సమావేశంలో వైస్ ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నిర్మల

చాట్రాయి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో గృహ లబ్ధిదారుల ఎంపిక సర్వేపై అధికారులు దృష్టి సారించాలని వైస్ ఎంపీపీ పుచ్చకాయల సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. చాట్రాయి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ లంకా నిర్మల అధ్యక్షతన జరిగింది. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ సర్వే గురించి ఇప్పటికీ చాలా మందికి తెలియదని, సర్వేకి ఇంకా వారం రోజులే గడువు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీపీ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి ఇళ్ళు మంజూరు చెయ్యాలన్నారు. వ్యవసాయాధికారి శివశంకర్ మాట్లాడుతూ మండలంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్ళు జరుగుతున్నాయని, కాటా వేసిన తరువాత 24 గంటల్లో రైతు ఖాతాలో సొమ్ము జమ అవుతున్నదని, రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని కోరారు. విద్యుత్ ఏఈ సంజయ్ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా కోసం కొత్త లైన్లు నిర్మాణ పనులు ముమ్మరం జరుగుతున్నాయని చెప్పారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ డిసెంబరు 21న పల్స్ పోలియో కార్యక్రమం జరగనుందని 5 ఏళ్ళ లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఎంఈవో-2 బ్రహ్మచారి, ఏపీఎం వెంకటరత్నం, ఏపీవో లక్ష్మీకుమారి తమ శాఖల ప్రగతిని వివరించారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలి

ముసునూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.రాజు డిమాండ్ చేశారు. సోమవారం ముసునూరు మెయిన్ సెంటర్‌లో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి, వాటి స్థానంలో పెట్టుబడుదారులకు, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉండే లేబర్ కోడ్‌లు తేవడం దారుణమన్నారు. దీనివల్ల భవిష్యత్‌లో కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత, కనీస వేతనాలతోపాటు ఇతర సౌకర్యాలు కోల్పోయే పరిస్థితి ఉందని ఆయన ఆరోపించారు. కేంద్రం తక్షణమే లేబర్ కోడ్‌లను రద్దు చేసి, కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. యూనియన్ మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలని, లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి రాజు అన్నారు. సోమవారం ఆగిరిపల్లిలోని పెద్దకోటాయి సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. నాయకులు ఏపూరి రవీంద్ర, ముత్యాల నరేష్, షేక్ జహంగీర్ బాషా, సత్తు కోటేశ్వరరావు, అర్జున్‌రావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి చెరువులో డెక్క తొలగింపు పనులు

ముదినేపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొమ్మినంపాడులోని పంచాయతీ మంచినీటి చెరువులో ఏళ్ల తరబడి పేరుకు పోయిన గుర్రపుడెక్క, కిక్కస తొలగింపు పనులు సోమవారం సర్పంచ్ దారం సుధ, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు యర్రా రాంబాబు ప్రారంభించారు. సుమారు రూ. 3 లక్షల వ్యయంతో ఈ పనులను ఎక్స్ కవేటర్‌తో నిర్వహిస్తున్నారు. నాలుగేళ్లుగా చెరువులో గుర్రపుడెక్క, తూటు కాడ పెరిగి నీరు పూర్తిగా కలుషితం కాగా కనీసం సాధారణ వినియోగానికి సైతం పనికిరాని పరిస్థితుల్లో పంచాయతీ నిధులతో ఈ పనులు చేపట్టారు. నీటి సంఘం అధ్యక్షుడు కేనం ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, టీడీపీ నాయకుడు కోట జగన్ తదితరులు పనులను పర్యవేక్షిస్తున్నారు.

షష్టికి ఉత్సవ కమిటీ నియామకం

దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ

ముదినేపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటరులోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నుంచి జరుగనున్న షష్టి కల్యాణ మహోత్సవాలకు ఉత్సవ కమిటీని నియమిస్తూ దేవదాయశాఖ కమిషనరు రామచంద్రమోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ సభ్యులుగా బొంగు రవి కుమార్, నీలం శివరమేష్, పరసా కృష్ణ, బెజవాడ నాగవెంకట రాధాకృష్ణ, శొంఠి నాగకొండ, ఉప్పలపాటి విమల, వడ్లమాని నాగ లలిత, బూరుబోయిన సోమమ్మ, కొట్టి సుబ్బలక్ష్మి, దగాని నాగలక్ష్మి, భట్టిప్రోలు నాగ శిరీష నియమితులయ్యారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. గంగా శ్రీదేవి తెలిపారు.

భూ వివాదం.. కర్రలు, కత్తులతో దాడి

ఇద్దరికి తీవ్ర గాయాలు





గాయపడిన వారు

నూజివీడు టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): భూ వివాదం నేపథ్యంలో సోమవారం రాత్రి కర్రలు, కత్తులతో దాడి చేయగా ఇరువురు తీవ్ర గాయాలపాలైన సంఘటన నూజివీడు మండలం హనుమంతుని గూడెంలో చోటు చేసుకుంది. బాధితుల వివరాలు ప్రకారం హనుమంతుని గూడెంకు చెందిన నాగేశ్వరరావుకు తూర్పు దిగవల్లికి చెందిన నల్లిపోయిన నాగరాజుకు హనుమంతులగూడెంలోని ఓ భూమి విషయంలో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో నాగరాజు, బాలస్వామి తదితరులు కర్రలు కత్తులతో దాడికి దిగగా నాగేశ్వరరావుతో పాటు ఆయన కుమారులు ఆది శేషు, ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను నూజివీడు ఏరి యా ఆసుపత్రికి తరలించగా చికిత్స నిమిత్తం విజయవాడకు తరలించారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

అధికారుల నిర్లక్ష్యం వల్లేనంటున్న బాధితుడు

చాట్రాయి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని జనార్దనవరంలో గూంట్రు నాగేశ్వరరావుకు చెందిన సుమారు రూ. 70 వేలు విలువైన పాడి గేదె సోమవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. వ్యవసాయ భూమిలో ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ వైరు లూజై నేలకు కొద్ది ఎత్తులో వేలాడుతుండగా, మేతకు వెళ్ళిన పాడిగేదె వేలాడుతున్న కరెంట్ వైరుకు తగలటంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందిందని బాదితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ వైరు వేలాడుతున్న విషయం విద్యుత్ అధికారులకు తెలిపినా పట్టించుకోకపోవటంతో ప్రమాదం జరిగిందని, తనకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

విద్యుత్ వైర్లు తగిలి ట్రాక్టర్ గడ్డి దగ్ధం

కలిదిండి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): యలవర్తి వీరబాబు వరిగడ్డిని ట్రాక్టర్‌పై తరలిస్తుండగా, సోమవారం పేట కలిదిండిలో సప్తగిరి బ్యాంక్ సమీపంలో విద్యుత్ వైర్లు తగలటంతో నిప్పు రవ్వలు గడ్డికి అంటుకుని మంటలు ఎగసిపడ్డాయి. అక్కడి ప్రజలు భయాందోళనతో ఇళ్ల నుంచి బయటికి వచ్చారు. గడ్డి పూర్తిగా దగ్ధమవటంతో సుమారు రూ.20 వేలు నష్టం వాటిల్లింది. కైకలూరు ఫైరింజన్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. విద్యుత్ స్తంభాల వైర్లు కిందికి వేలాడడటం వల్ల ప్రమాదం జరిగిందని బాధితులు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475



ముసునూరులో కరపత్రాలను అందజేస్తున్న ఏవో



వేమవరప్పాడులో పత్రాలు అందజేత



సానారుద్రవరంలో రైతులకు అవగాహన..



చిన్నంపేటలో రైతన్నా.. మీ కోసం

రైతన్నా.. మీ కోసం

» పంచ సూత్రాలతో ఆర్థికాభివృద్ధి » అవగాహన కల్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

ముసునూరు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): 'రైతన్నా.. మీ కోసం' ప్రణాళికలు రైతుల అభివృద్ధికి తోడ్పడతాయని మండల వ్యవసాయ అధికారిణి ఎ.చాముండేశ్వరి అన్నారు. మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని వీఏఏలు, వీహెచ్‌ఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోమవారం చేపట్టారు. ముసునూరులో ఏవో, వ్యవసాయ సిబ్బంది రైతుల ఇళ్ళకు వెళ్ళి రైతన్నా.. మీ కోసంలో రూపొందించిన ఐదు విధానాలను వివరించి, కరపత్రాలను అందజేశారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలు, భవిష్యత్‌లో సాగు చేయబోయే పంటల వివరాలను రైతుల నుంచి సేకరించి, ఏపీపీ ఐఎంఎస్ యాప్‌లో పొందుపర్చారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఐదు విధానాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రొసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర, పాడి రైతుల సంక్షేమం వల్ల రైతులకు లాభం చేకూరుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన నూతన ప్రణాళికలపై రైతులు అవగాహన పెంచుకుని, సాగు ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు ప్రస్తుతం డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి ఆర్థికంగా బలోపేతం కావాలని ఏవో కోరారు.

చాట్రాయి: అధునిక, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించేలా రైతులను ప్రోత్సహించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని కూటమి నాయకులు, అధికారులు రైతు కుటుంబాలను కలిసి వివరించారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో 'రైతన్నా.. మీ కోసం'లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో రైతుల ఇళ్ళకు వెళ్ళి ప్రభుత్వ 5 విధానాల కార్యాచరణపై వివరించారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఏవో శివశంకర్, డీటీ ఈశ్వరరావు, కూటమి నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, మరిడి చిట్టిబాబు, అత్తులూరి శ్రీనివాసరావు, యర్రా ప్రసాదరావు, కట్టా నాగ దుర్గారావు, తేళ్ళూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: రైతన్నా మీకోసం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించినట్టు మండల వ్యవసాయాధికారి జె భవాని అన్నారు. రైతులకు అందిస్తున్న అన్నదాత సుఖీభవ, సాగునీటి యాజమాన్యం, 90% శాతం సబ్సిడీపై బిందు సేద్యం, సబ్సిడీపై మేలైన విత్తనాలు, ఉద్యాన రైతులకు ఉజ్వల భవిత, పొలం పిలుస్తోంది, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వివరించి, ఈ సేవలలో ఇబ్బందులుంటే వాటిని యాప్‌లో పొందుపరుస్తామని తెలిపారు. ఆగిరిపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు పల్లగాని గంగాధరరావు, అమ్మవారిగూడెం సర్పంచ్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్: నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని నూజివీడు ఉద్యానవనశాఖ అధికారి ఆర్. హేమ తెలిపారు. బత్తుల వారిగూడెంలో సర్పంచ్ ముసునూరి లక్ష్మీకాంతమ్మ అధ్యక్షతన నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో సూక్ష్మ సేద్యం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ధరలు అందించడంపై అవగాహన కల్పించారు. అనంతరం రైతన్నా మీకోసం కరపత్రాన్ని ఆవిష్కరించారు. టీడీపీ నాయకులు ముసునూరి రాజా, మందాడి తిరుపతిరావు, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

కైకలూరు: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అన్నమాటకు నిలబడి రెండో విడత నగదు జమను చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని టీడీపీ మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాధరాజు అన్నారు. పథకం రెండో విడత నగదు రైతుల ఖాతాల్లో జమ అయిన సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు రైతుల అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వం రైతన్నా మీకోసం వారోత్సవాలను వచ్చే నెల 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్లస్టర్ ఇన్‌చార్జి పోలవరపు లక్ష్మీరాణి, యూనిట్ ఇన్‌చార్జి ఎండీ జానీ, పార్టీ కైకలూరు పట్టణ అధ్యక్షుడు పడమటి వాసు, వేమవరప్పాడు గ్రామ టీడీపీ నేతలు బోయిన గోవర్ధన్, నున్న కొండా, మండల వ్యవసాయాధికారిణి ఆర్. దివ్య, పశుసంవర్ధకశాఖ ఏడీ ముస్తాఫా, వీఆర్వో రంగనాయకమ్మ పాల్గొన్నారు.

కలిదిండి: కోరుకొల్లు, సానారుద్రవరం గ్రామాల్లో సోమవారం రైతన్నా.. మీ కోసం'లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన పంచ సూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర, పాడి రైతులకు అండ విధానాలపై వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. రైతు కుటుంబాల వద్దకు వెళ్లి పంటల సమాచారం సేకరించి ఏపీఏఐఎంఎస్ యాప్‌లో నమోదు చేశారు. మండల వ్యవసాయాధికారి విద్యాసాగర్, గ్రామ వ్యవసాయ అధికారి ధర్మతేజ, మండల మత్స్యశాఖాధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి: వడాలిలో టీడీపీ కైకలూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ నరసింహారావు రైతన్నా మీ కోసం ప్రారంభించి పంచ సూత్రాలను రైతులకు వివరించా రు. అల్లూరులో తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షు డు దావు నాగరాజు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ సిబ్బంది రైతులకు ఫుడ్ ప్రాసెసింగ్‌తోపాటు పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు.

పూర్వ విద్యార్థుల డేటా డిజిటలైజేషన్

ఆగిరిపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల డేటా డిజిటలైజేషన్ చేసినట్లు హెచ్‌ఎం పి. పుష్పలత తెలిపారు. పూర్వ విద్యార్థులకు స్టడీ సర్టిఫి కెట్లు జారీకి పాత రికార్డుల పరిశీలనకు ఎక్కువ సమయం పడుతున్న నేపథ్యంలో విద్యార్థుల డేటా డిజిటలైజేషన్‌కు రూ.70 వేలు మడుపల్లి నారాయణరావు, నరసింహ మూర్తి జ్ఞాపకార్థం వారి కుమారులు మడుపల్లి గోపాల్, చంద్రమోహన్, ఆశోక్‌కుమార్, గోపాలకృష్ణ, ప్రసాద్, వెంకట దిలీప్‌కుమార్, ఉమామహేశ్వరరావు ఆర్థిక సహాయం అందించారన్నారు. దాతలను సన్మానించారు.

ఉత్సవ విగ్రహాలు అందజేత

చాట్రాయి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): కోటపాడు పురాతన శివాలయానికి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవ విగ్రహాలను సోమవారం దాతలు అందజేశారు. రామానగరానికి చెందిన మద్దిరాల సత్యనారాయణ, మారేశ్వరి, రాంబాబు, శివనాగి దంపతులు షష్టి సందర్భంగా ఇత్తడితో తయారు చేసిన ఉత్సవ విగ్రహాలు, పీఠం ఆలయ అర్చకులు పేటేటి గణేష్‌కు అందజేశారు.

విఘ్నేశ్వర ఆలయానికి శంకుస్థాపన

ముదినేపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ముదినేపల్లి మండలం బొమ్మినంపాడు శివారు గొల్లగూడెం (సీతారామపురం) గ్రామంలో దాతల విరాళాలతో పునర్నిర్మించతలపెట్టిన శ్రీ విఘ్నేశ్వరస్వామి ఆలయానికి సోమవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ ఆలయ నిర్మాణ పనులకు నిర్వాహక కమిటీ తరపున కారుమూరి వెంకట రమణ, మండా ప్రసాద్, వేముల నగేష్ దంపతులు భూమి పూజ చేశారు.

హెల్ప్‌లెస్ హ్యాండ్స్!

(5వ పేజీ తరువాయి)

అందించాల్సిన సంస్థలకు నిబంధనల ప్రకారం లైసెన్సులతో పాటు క్యాటరింగ్ చేసిన అనుభవం తప్పనిసరిగా ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వ హడావుడి నిర్ణయాలతో ఈ నిబంధనలను ఏమి పట్టించుకోకుండా అధికారులు విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదంటూ విద్యార్థుల సహకారంతో నడుస్తున్న సంస్థకే ఆహార పంపిణీ బాధ్యత అప్పగించడం మరింత వివాదానికి దారి తీసింది. ఒక వైపు ఆహార పంపిణీకి సంబంధించిన అర్హతలు లేకపోవడం, మరోవైపు బిల్లుల చెల్లింపునకు సంబంధించి అవసరమైన జీఎస్టీ తదితరాలు ఆ సంస్థకు లేవనే విషయాన్ని సైతం అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

హెల్పింగ్ హ్యాండ్స్‌ను ముంచేనా.. తేల్చేనా?

ట్రిపుల్ ఐటీ ఉన్నతాధికారుల నిర్ణయం విద్యార్థుల హెల్పింగ్‌హ్యాండ్స్ సంస్థను తీవ్రంగా దెబ్బతీసే పరిస్థితి ఏర్పడింది. వాస్తవంగా ఆ సంస్థలో ప్రతీ విద్యార్థి రూపాయి నుంచి పది రూపాయల వరకు పొదుపు చేసి వితరణగా అందించడం ద్వారా పేద విద్యార్థుల రవాణా సౌకర్యం, ఫీజులు చెల్లింపులో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. అయితే కొందరి అత్యుత్సాహంతో ఎనిమిది వేల మందికి వండి వార్చే బాధ్యత తీసుకోవడంతో సంస్థ తీవ్ర నష్టాల వైపు అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. వాస్తవంగా ప్రతి విద్యార్థికి వారానికి ఐదు రోజులు గుడ్లు, ఒక రోజు మాంసాహారం అందించాలి. ఆదివారం ఒక్కరోజు మాంసాహారం అందించేందుకు దాదాపు 750 కేజీల మాంసం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు ఒక్కొక్క విద్యార్థికి రూ.6.70 పైసలు ఆర్జీయూకేటీ చెల్లిస్తుంది. అయితే పెరిగిన ధరల నేపథ్యంలో ఆర్థిక నష్టాలను అధిగమించేందుకు సంస్థను నడుపుతున్న కొందరు ప్యాకల్టీ మాంసాహారం కొనుగోలును గణనీయంగా తగ్గించి కేవలం 600 కేజీలు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో విద్యార్థులకు ఆదివారం ఆహార కొరత ఏర్పడిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

ఏలూరు క్రైం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మాటామాటా పెరిగి సీసా పగులగొట్టి యువకుడిని పొడిచి హతమార్చిన నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ ఏలూరులోని రెండో అద నపు జిల్లా సెషన్స్ జడ్జి యు.ఇందిరా ప్రియద ర్శిని సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2023 సెప్టెంబరు 14న ఏలూరు మరడాని రంగారావు కాలనీకి చెందిన రామా యణపు గోపీనాథ్ అలియాస్ గోపీ(22) చిరంజీవి బస్టాప్ వద్ద రోడ్లపైన ఉండగా ఏలూరు దక్షి ణపు వీధి జేపీ కాలనీకి చెందిన యర్రా గోవిందు అక్కడకు వచ్చి భార్య పిల్లలను వదిలివేసి రోడ్ల పైన ఎందుకు తిరుగుతున్నావని ప్రశ్నించాడు. దాంతో గోపీనాథ్‌కు, గోవిందుకు మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన గోవిందు సీసా పగులగొట్టి మెడపై పొడిచి వెళ్లిపోయాడు. రక్తపు మడుగులో అక్కడే పడి పోయాడు. గోపీనాథ్ తండ్రి రామాయణపు అప్పారావు వెళ్లి తన కుమారుడిని ఏలూరు ప్రభుత్వాసు పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటనపై ఏలూరు వన్ టౌన్ ఎస్ఐ ఎస్.రామకృష్ణ కేసునమోదు చేయగా అప్పటి వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ కేసు దర్యాప్తు చేసి నిందితుడైన గోవిందును అరెస్టు చేశారు. ఈ కేసు ఏలూరులోని రెండో అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో విచారణ సాగింది. నిందితుడైన యర్రా గోవింద్‌పై నేరం రుజువుకావడంతో జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ జడ్జి యు.ఇందిరా ప్రియ దర్శిని సోమవారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించ కుంటే మరో మూడు నెలల శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు.

సీనియర్ పాత్రికేయుడు శ్రీనివాసరావు కన్నుమూత



గుత్తికొండ శ్రీనివాసరావు (ఫైల్)

నిడమర్రు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యు డు, ఉంగుటూరు సీని యర్ పాత్రికేయుడు, న్యాయవాది గుత్తికొండ శ్రీనివాస రావు(55) అనారోగ్యంతో సోమవారం కైకరంలోని తన స్వగృహంలో మృతి చెందారు. కొన్నేళ్లుగా ఆయన మూత్ర పిండాల వ్యాధికి చికిత్స పొందుతున్నారు. ఆయనకు భార్య శశి, ఇద్దరు కుమారులు నరేశ్, సాయి వున్నారు. సుదీర్ఘకాలంగా పాత్రికేయ వృత్తిలో వున్న ఆయన ఉంగుటూరు ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. ఆయన మృతికి ఐజేయూ జాతీయ ప్రధాన కార్యదర్శి దూసనపూడి సోమసుందర్, బి.హరిబాబు, పాత్రికేయులు ఈశ్వర్‌కుమార్, కిశోర్, అడపా మాణిక్యాలరావు, పీపీ సత్యనారాయణ, ముప్పన భుజంగరావు, విశ్రాంత న్యాయమూర్తి బొమ్మిడి అప్పారావు తదితరులు సంతాపం తెలిపారు.





సింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో క్యూ లైన్లను పరిశీలిస్తున్న ఎస్ఐ.. అలంకరణలు

షష్టి ఉత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు

ముదినేపల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న షష్టి కల్యాణోత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పలు ఆలయాల్లో ఇటీవల తొక్కిసలాట జరిగిన నేపథ్యంలో ఈ ఆలయంలో జరిగే షష్టి ఉత్సవాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తు, డ్రోన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. పుట్టలో పాలు పోయటం ప్రారంభమయ్యే ఈ నెల 26న భక్తులను నియంత్రించేందుకు సుమారు 150 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్టు డీఎస్పీ శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో నలుగురు సీఐలు, పది మంది ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని ముదినేపల్లి ఎస్ఐ వీఎస్ వీరభద్రరావు తెలిపారు. సోమవారం ఆయన ఆలయం వద్ద క్యూ లైన్ల నిర్మాణం, దర్శనం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.

40 మంది సిబ్బంది నియామకం..

షష్టి ఉత్సవాల నిర్వహణకు డిప్యుటేషన్‌పై వివిధ ఆలయాలకు చెందిన 40 మంది అధికారులు, సిబ్బందిని దేవదాయశాఖ కమిషనర్ నియమించారని ఏసి అసిస్టెంట్ కమీషనర్ ఆర్.గంగా శ్రీదేవి తెలిపారు. దేవస్థానంలో పాల పొంగళ్లకు 20 నూతన గ్యాస్ స్టౌవ్‌లు ఏర్పాటు చేశామన్నారు.

కలిదిండి: పెదలంకలో మంగళవారం నుంచి నిర్వహించే షష్టి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ ఈవో శేఖర్ తెలిపారు. సోమవారం ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతూ భక్తులకు ప్రత్యేకంగా క్యూ లైన్లు, పుట్ట వద్ద పూజలకు వీలుగా ఏర్పాట్లు చేశామన్నారు. దాత పోకల శ్రీనివాస్ ఆర్థిక సాయంతో భారీ అన్నసమారాధన నిర్వహిస్తున్నట్టు, భక్తులంతా పాల్గొనాలని కోరారు.

ముసునూరు: గోపవరంలోని ప్రత్యక్ష నాగేంద్ర స్వామి ఆలయంలో బుధవారం షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం జరుపుతున్నట్లు ఆలయ ధర్మకర్తలు నందిగం సుబ్బారావు, ఉషారాణి దంపతులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి స్వామివారి కళ్యాణం జరుగుతుందని, పీటలపై కూర్చునే దంపతులు నిర్ణీత రుసుము చెల్లించాలని, 11 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, భక్తులంతా పాల్గొనాలని కోరారు. సాయంత్రం 3గంటల నుంచి స్వామివారి గ్రామోత్సవం, కోలాటం, చెక్క భజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

వైభవంగా ఊరేగింపు

కైకలూరు: షష్టి మహోత్సవాల సందర్భంగా శ్రీవల్లీదేవసేన సమేత సంతాన నాగేంద్రస్వామి ప్రథమ వార్షికోత్సవ షష్టి మహోత్సవాలను వైభవంగా ప్రారంభించారు. సోమవారం కైకలూరు పురవీధుల్లో కల్యాణమూర్తులను మంగళవాయిద్యాలతో, మహిళల కోలాట ప్రదర్శనల మధ్య ఊరేగింపు చేశారు. మూడు రోజుల పాటు స్వామివారికి విశేష పూజలను నిర్వహించి ఈ నెల 26న షష్టి మహోత్సవాల సందర్భంగా స్వామివారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు చావలి శంకరశాస్త్రి తెలిపారు.

